WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు వర్తమాన వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
వరంగల్
శనివారం 14 సెప్టెంబర్ 2024
పేజీలు :8
హన్మకొండ - భూపాలపల్లి - ములుగు - మహబూబాబాద్ - జనగాం




## కల్యాణలక్ష్మీ సాయం పక్కదారి ?

### ఒకరి పేర మంజూరైన ఆర్థిక సహాయం మరొకరికి
### తాజాగా వరంగల్ జిల్లాలో వెలుగులోకి
### ఆర్డీవో ఆఫీసులోని ఓ ఉద్యోగి పాత్ర
### కొనసాగుతున్న విచారణ

**వరంగల్**

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి అండగా నిలిచే ఆర్థికంగా భరోసానిచ్చేందుకు గత కేసీఆర్ సర్కారు ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మీ పథకాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చిన దరఖాస్తుదారుల జాబితాలో ఇతరుల పేర్లు చేర్చి వారికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని మరకొరి ఖాతాకు మళ్లిస్తున్నట్లు తెలిసింది. వరంగల్ జిల్లాలోని కొన్ని మండలాల్లో రెండేళ్లుగా ఈ తతంగం నడుస్తుండగా సాయం మంజూరైనా ఇంకా అందలేదని దరఖాస్తుదారులు ఉన్నతాధికారుల - మిగతా2లో

## అక్రమ అరెస్టులు సరికాదు

### పార్టీ మారిన ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలి
### జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి



**ములుగు**

ప్రజాపాలనలో ప్రశ్నించడమే తప్పుగా పరిగణిస్తూ బీఆర్ఎస్ నాయకులను ఎక్కడిక్కడ పోలీసులతో కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టులు చేయించడం సరైంది కాదని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బీఆర్ఎస్ పిలుపు మేరకు జిల్లాకేంద్రంలోని తన ఇంటి నుంచి నాయకులతో కలిసి హైదరాబాద్‌కు బయల్దేరుతున్న ఆమెను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న కార్యకర్తలు ఆమె నివాసానికి చేరుకున్నారు. అరెస్టులను నిరసిస్తూ ప్లకార్డులను చేతపట్టుకొని పెద్ద ఎత్తున కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్టీలు మారిన ఎమ్మెల్యేలను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేయాలని డిమాండ్ చేశారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదు చేయడం సరికాదన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు - మిగతా3లో

# కల్యాణలక్ష్మీ సాయం పక్కదారి ?

-మొదటిపేజీ తరువాయి

వద్దకు వెళ్లడంతో విషయం వెలుగులోకి వచ్చింది. కాగా అప్పటికే అక్రమార్కులు చెక్కులను డ్రా చేసుకోగా ఈ వ్యవహారంపై విచారణ మొదలైంది. ఇందులో ఆర్డీవో ఆఫీసులోని ఓ ఉద్యోగి పాత్ర ఉన్నట్లు తేలగా, జిల్లాలో ఎన్ని మండలాల్లో, ఎప్పటినుంచి జరుగుతోంది? మొత్తం వచ్చిన దరఖాస్తులు, మంజూరైన వివరాల జాబితా, ఆర్డీవో ఆఫీస్ నుంచి బ్యాంకుకు పంపిన వివరాలపై ఆరా తీస్తున్నట్లు సమాచారం.

జిల్లాలోని వివిధ మండలాల్లో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం పంపిణీ పక్కదారి పట్టినట్లు తెలిసింది. ప్రభుత్వం నుంచి ఈ పథకాల ద్వారా కొందరు లబ్ధిదారులకు మంజూరైన ఆర్థిక సహాయాన్ని అక్రమార్కులు కాజేసినట్లు సమాచా రం. వరంగల్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం(ఆర్డీవో) కేంద్రంగా ఈ వ్యవహారం జరిగినట్లు తెలిసింది. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. కల్యాణలక్ష్మి పథకం ద్వారా ప్రభుత్వం అర్హులైన దరఖాస్తుదారులకు రూ.1,00, 116 ఆర్థిక సహాయం అందజేస్తుంది.

ఇందుకోసం ఆయా మండలంలోని అర్హులైన తల్లిదండ్రులు తమ కూతురికి వివాహం చేసిన తర్వాత కల్యాణలక్ష్మి పథకం నుంచి ఆర్థిక సహాయం కోసం ఆన్‌లైన్‌లో తమ కూతురి పేర ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తారు. స్థానిక తహసీల్దార్ లాగిన్‌లోకి చేరే ఈ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో రెవె న్యూ శాఖ అధికారులు పరిశీలిస్తారు. వెరిఫికేషన్ అనంతరం దరఖాస్తుదారుల జాబితాను స్థానిక ఎమ్మెల్యేకు పంపిన తర్వాత సహాయం మంజూరు కోసం ఆర్డీవో కార్యాలయానికి చేరుతుంది. ఆమోదముద్ర పడగానే నిధుల విడుదల కోసం లబ్ధిదారుల పేర్లతో కూడిన లిస్ట్ ఎస్‌టీవో ఆఫీసుకు వెళ్తుంది. కులంవారీగా వెసులుబాటును బట్టి ఎస్టీవో కార్యాలయం నుం చి ఆర్డీవో పేర ఉన్న బ్యాంకు ఖాతాకు నిధుల విడుదల జరుగుతున్నట్లు తెలిసింది. ఈమేరకు నిధులు విడుదలైన కల్యాణలక్ష్మి లబ్ధిదారుల జాబితా ఎప్పటికప్పుడు ఎస్టీవో ఆఫీసు నుంచి ఆర్డీవో కార్యాలయానికి అందుతున్నట్లు సమాచారం. తీరా ఆర్డీవో ఆఫీసు నుంచి కల్యాణలక్ష్మి పథకం చెక్కుల తయారీ కోసం బ్యాంకుకు వెళ్లే అనెక్జర్‌లో పేర్లు మారుతున్నట్లు తెలిసింది. వరంగల్ ఆర్డీవో కార్యాలయం నుంచి స్థానిక ఆర్డీవో పేర కల్యాణలక్ష్మి అకౌంట్ గల బ్యాంకుకు చేరిన అనెక్జర్‌లో కొన్ని పేర్లు మారడం వల్ల ఆర్థిక సహాయం మంజూరైన దరఖాస్తుదారులకు కాకుండా ఇతరులకు అందినట్లు సమాచారం. రెండేళ్ల కాలంలో పర్వతగిరి, గీసుగొండ తదితర మండలాల్లో ఇలా జరిగినట్లు కొద్దిరోజుల క్రితం వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. ఈ ఆర్డీవో కార్యాలయం నుంచి బ్యాంకుకు చేరిన అనెక్జర్‌లో అక్రమార్కులు ఆర్థి క సహాయం మంజూరైన దరఖాస్తుదారుల పేర్ల స్థానం లో ఇతరుల పేర్లు చేర్చడం వల్ల బ్యాంకర్లు ఈమేరకు చెక్కులను తయారు చేయడం, రూ.1,00,116తో కూ డిన ఒక్కో చెక్కును అక్రమార్కులు డ్రా చేసుకున్నట్లు సమాచారం. ఆర్థిక సహాయం ఎదురుచూసిన దరఖాస్తుదారులు చివరకు తమకు కల్యాణలక్ష్మి పథకం నుంచి ఆర్థిక సహాయం మంజూరైనట్లు తెలుసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో కొద్దిరోజుల క్రితం ఈ వ్యవహారం బయటపడినట్లు తెలిసింది. దీంతో ఇలా ఎన్ని మండలాల్లో జరిగింది?, ఎంతమంది దరఖాస్తుదారులపేర మంజూరైన కల్యాణలక్ష్మి పథకం ఆర్థిక సహాయం పక్కదారి పట్టింది? అనే వివరాలను కొద్దిరోజుల నుంచి అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఆయా తహసీల్దార్ కార్యాలయం నుంచి ఆర్డీవో ఆఫీసుకు అందిన కల్యాణలక్ష్మి దరఖాస్తులను, ఆర్థిక సహా యం మంజూరైన దరఖాస్తుదారుల జాబితాలు, ఆర్డీవో కార్యాలయం నుంచి బ్యాంకుకు పంపిన అనెక్జర్‌లను పరిశీలించే పనిలో అధికారులు ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే కొందరు దరఖాస్తుదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి ఆర్థిక సహాయం ఇతరులకు అందినట్లు తా జా విచారణలో బయటపడినట్లు తెలిసింది. ఈ వ్యవహారంలో ఆర్డీవో కార్యాలయంలోని ఓ ఉద్యోగి పాత్ర ఉందని తేలినట్లు సమాచారం. కొన్ని మండలాల్లో షాదీముబారక్ ఆర్థిక సాయం ఇలాగే పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఈ విషయమై డీఏవోను వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని బదులివ్వడం గమనార్హం.

## అక్రమ అరెస్టులు సరికాదు

-మొదటిపేజీ తరువాయి

చేయకుండా రోజుకో కొత్త డ్రామాకు తెరతీస్తూ ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఆమె వెంట బీఆర్ఎస్ నాయకులు మల్క రమేశ్, శ్రీనివాస్‌రెడ్డి, సానికొమ్ము రమేశ్‌రెడ్డి, పోరిక విజయ్‌రామ్‌నగర్, వేములపల్లి భిక్షపతి, దుర్గం రమణయ్య, బైకాని సాగర్, గొర్రె సమ్మయ్య, ఆకుతోట చంద్రమౌళి, గండి కుమార్, గరిగె రఘు, అన్న తిరుపతి, స్వరూప ఉన్నారు.



# డిటోనేటర్లకు అనుమతులు నిలిపివేయాలి

**జగిత్యాల :** జిల్లా బుగ్గారంలో డిటోనేటర్ ల (బాంబుల) గోదాం అనుమతులు ఎక్కడి కక్కడ నిలిపి వేయాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు అయిన విడిసి కోర్ కమిటీ చైర్మన్ చుక్క గంగారెడ్డి సంబంధిత అధికారులను, అధికార పార్టీ నేతలను కోరారు. బుగ్గారం మండల కేంద్రంలోని బస్టాండ్ లో గల అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం ఆయన గ్రామస్తులతో కలిసి విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్క గంగారెడ్డి మాట్లాడుతూ గ్రామానికి చెందిన జక్కుల లింగన్న తో పాటు మరికొందరు వ్యక్తులు ఈ బాంబుల గోదాం నిర్మాణం కోసం పరోక్షంగా కృషి చేస్తున్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. వెంటనే వారి - వారి ప్రయత్నాలు మానుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో మీరు గ్రామానికి, ప్రజలకు తీరని ద్రోహం, అన్యాయం చేసిన వారు అవుతారని ఆయన సూచించారు. జక్కుల లింగన్న అనే వ్యక్తి తన భూములను బాంబుల గోదాం నిర్మాణం కోసం విక్రయించడం వెంటనే మానుకోవాలన్నారు. మీ సొంత ప్రయోజనాల కోసం ప్రజల ప్రాణాలకు హాని కలిగించే పనులు చేయడం తగదన్నారు. డిటోనేటర్ ల గోదాం కు భూములు విక్రయించడం, అనుమతుల కొరకు ప్రయత్నాలు చేయడం, పరోక్షంగా సహకరించడం జక్కుల లింగన్న కు, ఇతర వ్యక్తులకు తగదన్నారు. వెంటనే వారి వైఖరి మార్చుకోవాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలు తగు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. వివిధ శాఖల అధికారులు దయచేసి ఇలాంటి



ప్రాణాంతక డిటోనేటర్ లకు, బాంబుల గోదాం నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు జారీ చేయవద్దని, వెంటనే ఆ ప్రక్రియను నిలిపి వేసి ప్రజల ప్రాణాలు, పర్యావరణాన్ని, వణ్య ప్రానులను కాపాడాలని ఆయన కోరారు. ఒకవేళ ఎలాంటి అనుమతులు జారీ అయినా, నాయకుల ప్రయత్నాలు అలాగే కొనసాగినా ప్రజా వ్యతిరేక తతో తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందన్నారు. ప్రజా చైతన్యంతో ఉద్యమాలను ఉదృతం చేసి ప్రజల ప్రాణాలకే ముప్పు కలిగించే బాంబుల గోదాం పనులను అడ్డుకుంటా మని హెచ్చరించారు. గ్రామ అభివృద్ది కమిటి అధ్యక్షులు నక్క చంద్రమౌళి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కోర్ కమిటి వైస్ చైర్మన్ పెద్దనవేణి రాగన్న, ఉపాధ్యక్షులు సుంకం ప్రశాంత్, ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి రాజేందర్, కోశాధికారి సీగిరి అంజన్న, సహాయ కార్యదర్శి కళ్లెం నగేష్, మాజీ సర్పంచ్ మసర్థి రాజిరెడ్డి, ఏలేశ్వరం గౌరీ శంకర్, దసర్తి పూర్ణ చందర్, మసర్తి అశోక్, పోచమ్మ ఆలయాల కమిటి చైర్మన్ మసర్తి నర్సయ్య, నాయకులు పొనకంటి కైలాసం, జంగ రవి (రమేష్), భారతపు రమేష్, చింతపండు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి స్ట్రీట్ లో ఘనంగా కుంకుమార్చన



**బచ్చన్నపేట సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**
మండల కేంద్రంలోని రెడ్డి స్ట్రీట్లో వినాయకుని మండపం దగ్గర మహిళలు ఘనంగా కుంకుమార్చన చేసారు.ఆయురారోగ్యాలతో పాడి పంటలతో అందరూ చల్లగా ఉండాలని ఆ విఘ్నేశ్వరుని కోరుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో పాతూరి మంజుల, పడిగెల రోషిని రెడ్డి, పడిగెల మేఘమాల, పాతూరి లలిత, పడిగెల ప్రసన్న, పాతూరి కవిత, పాతూరి మాధురి రెడ్డి,పడిగెల రాజవ్వ, పాతూరి స్వప్న, రమ్య రెడ్డి, శ్రావ్య రెడ్డి ,కీర్తి రెడ్డి,విజయ మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులు

**- ఖండించిన మండల అధ్యక్షుడు గంప.రాంబాబు.**




**వెంకటాపురం సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం గురువారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మీద జరిగిన హత్య యత్నాన్ని నిరసిస్తూ బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు ఛలో హైదారాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా శుక్రవారం బిఆర్ఎస్ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం దారుణమని మండల అధ్యక్షుడు గంప.రాంబాబు అన్నారు.అరెస్టు అయిన వారిలో మండల అధ్యక్షులు గంప.రాంబాబు,అధికార ప్రతినిధి దర్ర.దామోదర్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదుంబ.శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ సున్నం. సాంబశివరావు,యువ నాయకులుగడ్డం.వివేక్,యూత్ అధ్యక్షులు కొండపర్తి.శివకృష్ణ,వేల్పూరి రవి,గొరస.రాకేష్,నామన.సాయి,దర్ర.సతీష్,పూనెం.వెంకటేశ్వర్లు,తుమ్మ రామకృష్ణ,ఉన్నారు.

## అక్రమంగా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...ఇంజ మనోహర్

**బచ్చన్నపేట సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**
మండలంలోని పోచన్నపేట గ్రామంలో వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని స్థానిక యువకులతో కలిసి ఇంజ మనోహర్ మాట్లాడుతూ రాత్రి వేళల్లో అడ్డు అదుపు లేకుండా మినీ ట్రక్కులు ,టాటా ఏసీలు బొలెరో,వాహనాలలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారు ఇది ఇలాగే కొనసాగితే భూగర్భ జలాలు అడగంటి బోరు బావులు ఎండిపోయే పరిస్థితి ఉంటుందని రాత్రి వేళల్లో అతివేగంతో అక్రమంగా ఇసుకను తరలిస్తున్నటువంటి వాహనాలు వెళ్లడంతో వన్యప్రాణులకు, ప్రజలకు ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని స్థానిక పోలీసులు , రెవెన్యూ మైనింగ్ అధికారులు తక్షణమే స్పందించి ఇసుక తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకొని వాహనాలను సీజ్ చేయగలరని కోరారు.

## రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు



**నరసింహుల పేట సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**
ఈ నెల 14, 15 ,16 తేదీలలో నిర్మల్ జిల్లాలో నిర్వహించే బాల బాలికల జూనియర్ రాష్ట్రస్థాయి బేస్ బాల్ పోటీలకు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.రామ్మోహన్ రావు , ఫిజికల్ డైరెక్టర్ శంకర్ నాయక్ లు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 11న మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీలలో నర్సింహులపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.ఈ రోజు పాఠశాల ఆవరణలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు గుగులోతు వసంత , బి.బిందు , బి.జలజ , జాటోతు సరిత లను పాఠశాల ఉపాధ్యాయ బృందం అలాగే అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది - టిఎస్ ఎఫ్ డీ సి చైర్మన్ పోదెం వీరయ్య

**కొత్తగూడ సెప్టెంబర్13(ప్రజాజ్యోతి)**
ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది అని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య అన్నారు.శుక్రవారం నాడు మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండల కేంద్రంలో కొత్తగూడ అటవీ శాఖ కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో పోడు వ్యవసాయం చేస్తున్న పోడు రైతులకు , ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని,రైతులకు రుణ మాఫీ తో రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది అని, ఇంక పోడు రైతులకు ఎటువంటి సమస్యలైన స్థానిక అధికారులకు సమాచారం అందించాలని,కేంద్రం ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పై చూపిస్తున్న కపట ప్రేమను విడి వరద బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**ఎఫ్ డీ సి చైర్మన్ ను కలిసిన ఎఫ్ అర్ ఓ**
అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు తీసుకొని మొదటి సారిగా కొత్తగూడ రేంజ్ కార్యాలయానికి వచ్చిన పోదెం వీరయ్య ను కొత్తగూడ రేంజ్ ఆఫీసర్ వజహత్ పులా మొక్క తో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేంజ్ పరిధిలో ఉన్న అభివృద్ధి కార్యక్రమాల గురించి, ఎఫ్ అర్ ఓ ను అడిగి తెలుసుకున్నారు..

**భూపతి తిరుపతి నీ పరామర్శించిన పోదెం వీరయ్య.**
కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి వాళ్ళ తల్లి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందగా,శుక్రవారం నాడు నిర్వహించిన దశ దిన కర్మలకు పోదెం వీరయ్య హాజరై తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి, మనో ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి,,సిద్దబోయిన రాధ బిక్షం,సల్మాన్, ఉబ్బానీశ్రీహరి,ఆలూరిరాజు,కల్లేపల్లయ్య,బైరాబోయినసదానందం,దుర్గం మురళీ,రాజు,వెంకన్న,వీరన్నఅభిమానులు,అనుచరులు పాల్గొన్నారు..

## దళితుల మనోభావాలు దెబ్బతీస్తే ఊరుకోం..

**- అక్రమాలకు కొమ్ముకాస్తున్న ఆ ఇద్దరూ.**



**వెంకటాపురం సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం దళితుల మనోభావాలు దెబ్బతీయాలని చూస్తున్న బిజెపి నాయకులు ఇద్దరు పిడిఎఫ్ విలేకరులకు ఇక్కడ "అందరు గురివింద గింజలే"అని సామెత గుర్తుచేశారు.శుక్రవారం వెంకటాపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ అతిథి గృహ ఆవరణలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు,వేల్పుల.మనోజ్ మాట్లాడుతూ..బ్యాంకు నియమ నిభందనలు ఉల్లంఘించి పంచాయతీ రాజ్ చట్టాన్ని అతిక్రమించి డ్రైనేజి కాల్వ దాటి ఎపిజివిబి బ్యాంకు ముందు మేనేజర్ కు తెలియకుండానే ఇంటి యజమాని బడ్డీకొట్టు ఏర్పాటు చేయించిన విషయంపై బుధవారం దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఏపీజీవీబీ బ్యాంకు మేనేజర్ కి మెమోరాండం ఇచ్చామని,దీనిని బిజెపి నాయకులు,ఇద్దరు పిడిఎఫ్ విలేకరులు వారి పబ్బం గడుపుకోవడానికి నాయకుల అవతారం ఎత్తి బడ్డీకొట్టు రాజకీయం చేస్తున్నారన్నారని అన్నారు.బ్యాంకు ముందు బడికొట్టు ఏర్పాటు చేయించి మండలంలో సంవత్సరాల తరబడి వ్యాపారం చేసుకుంటున్న చిరువ్యాపారుల పొట్ట కొట్టాలని చూస్తున్న పిడిఎఫ్ విలేఖరి గతంలో ప్రభుత్వ అధికారులను బ్లాక్మెయిల్ చేసిన కేసులో ఇరుక్కొని కొంతకాలనికి బయటపడ్డాడు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రదాన రాజకీయ పార్టీకి మండల నాయకత్వం వహించాడు.సర్వం తెలుసనే అహంకారిగా..హింసించే 23వ రాజుగా మహా గర్విష్టిగా పేరుగాంచాడు.ఆ పార్టీతో పాటు ఆదివాసీ సమాజం మీసేవలు అవసరం లేదని బయటకి వెళ్ళగొడితే పిడిఎఫ్ విలేకరులుగా అవతారం ఎత్తాడు.తానాకు తందానా తోడైనట్లు ఇతగాడికి ఇంకో విలేకరి తోడయ్యాడు ఇద్దరూ ఒకే నామదేయులు స్వార్థంతో వాస్తవాలను కప్పిపుచ్చి అ వాస్తవాలను ప్రచురిస్తూ వారి పబ్బం గడుపుకుంటున్నారని,మండల ప్రజలు గుసగుసలాడుతున్నారని అన్నారు.మహిళను అడ్డుపెట్టుకొని అతని రాజకీయ చతురతను ప్రదర్శిస్తూ ఈ సంఘటనకు సంబంధం లేని రాజకీయ నాయకులను ఇందులోకిలాగి రాక్షసానందాన్ని పొందుతున్నాడని అన్నారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని దళిత సంఘాలు కూడా కోరుకుంటున్నాయి,కానీ ఈ మధ్యనే మండల కేంద్రంలోని ప్రధాన మార్గంలో 50 లక్షల రూపాయలతో ఆదివాసి చట్టాలకు విరుద్ధంగా బహుళ అంతస్తులు నిర్మించిన మహిళకు పేదరాలని కొమ్ముకాస్తున్న ఈ విలేకరులను ఆదివాసి నాయకులు,ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.డ్రైనేజి దాటి పెట్టిన బడ్డీకొట్టుకు వత్తాసు పలుకుతున్న బిజెపి నాయకులు,పిడిఎఫ్ విలేకరులు రాజకీయ గందరగోళం సృష్టించి దీని ద్వారా ఏదో లబ్ధిపొందాలని చూస్తున్నారని అన్నారు.పిడిఎఫ్ విలేకరులను మండల ప్రజలు దూరంపెట్టె రోజులు దగ్గర్లో ఉన్నాయని,దళితులపై విషం గక్కుతూ బ్యాంకు నియమ నిభందనలు ఉల్లంఘించి,పంచాయతీ రాజ్ చట్టాన్ని అతిక్రమించి బడ్డీకొట్టు ఏర్పాటు చేసిన వ్యక్తులకు వంతపాడుతూ పబ్బంగడుపు కుంటున్నారని అన్నారు.దళితుల మనోభావాలను దెబ్బతీస్తే ఊరుకొనే ప్రసక్తే లేదని దళిత సంఘాల నాయకులు హెచ్చరించారు.అలాంటి వ్యక్తులపై కేసులు నమోదు చేయాలనికోరారు. ఈకార్యక్రమంలోనాయకులుయాసం.రాజు,తొకల.శివ ,యాసం.రమేష్,కుక్క.శ్రీను,గుగ్గిల్ల.కల్యాణ్,చెన్నం.వంశీ,తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుల అరెస్ట్

గార్ల,సెప్టెంబర్13(ప్రజా జ్యోతి)
బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని గార్ల పోలీసులు అడ్డుకున్నారు. శుక్రవారం భారత రాష్ట్ర సమితి మండల నాయకులను అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గార్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుచేటన్నారు. అరెస్టులకు బీఆర్ఎస్ భయపడదని, రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పోలీస్ రాజ్యం నడుపుతున్నారన్నారు. ప్రజా పాలన పేరిట నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిలో గార్ల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్ నాయక్,మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, మాజీ ఎంపిటీసీ రైతు సమన్వయ సమితి కో ఆర్డినేటర్ శీలం శెట్టి రమేష్,తాళ్లూరి శ్రీను,ఎస్ కే యాకూబ్ పాషా,బండారి వెంకట్, శ్రీ రామోజు విజయ్ కుమార్,బాలు నాయక్,మందుల వెంకట రమణ తదితరులను అదుపు లోకి తీసుకున్నారు.



## ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం



గార్ల,సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి)
గార్ల మండల కేంద్రంలోని జీవంజిపల్లి గ్రామంలో జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 21వ వార్షికోత్సవం సందర్భంగా ఎడ్ల మల్లేష్ మంజుల దంపతులు ఆధ్వర్యంలో ఘనంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్న దాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో ఎడ్ల రాజశేఖర్,ఎడ్ల రాజ్‌కుమార్,రంజిత్,సందీప్,గిరి,సిద్దార్థ్,నరసింహారావు,క్రాంతి,సుమత్,శ్రీకాంత్,విజయ్,కుమార్,ప్రశాంత్,కిరణ్,రోహిత్కమిటీసభ్యులు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహా గొప్ప దానం

-జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి



శాయంపేట సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :
అన్ని దానాల కంటే, అన్నదానం మహా గొప్ప దానం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బోనపల్లి రఘుపతి రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బజరంగ యూత్, త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు.

## విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు

ఐనుగుర్తి సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):
మండల కేంద్రంలోని దళిత కాలనీకి సంబంధించిన స్మశాన వాటిక భూసమస్య విషయంలో బుధవారం ఇరు వర్గాలు ఆందోళన చేస్తుండగా సమస్యను పరిష్కారం చేయడం కోసం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి సామరస్యంగా పరిష్కరించే క్రమంలో గుజ్జునూరి వినోద్ అనే వ్యక్తి తన శరీరంపై పెట్రోల్ పోసుకొని భయభ్రాంతులకు గురిచేసి తమ విధులకి ఆటంకం కలిగించాడని రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింహారావు ఫిర్యాదు చేయగా విచారణ అనంతరం గుజ్జునూరి వినోద్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు



## ఉన్నత పాఠశాల లో ఘనంగా జాతీయ హిందీ దినోత్సవం



మరిపెడ,సెప్టెంబర్13 (ప్రజా జ్యోతి):
మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత పాఠశాలలో జాతీయ హిందీ దినోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతర రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హిందీ అధికార భాషగా ఉందని,దేశంలోని వివిధ ప్రాంతాలకు ఎక్కడికి వెళ్లినా హిందీలో మాట్లాడితేనే కానీ విషయాలు అర్థం కావని చెప్పారు. 1949లో మొదటిసారిగా హిందీని అధికార భాషగా చేయడం జరిగిందని, అప్పటినుండి ప్రతి సంవత్సరము సెప్టెంబర్ 14న జాతీయ హిందీ దినోత్సవం జరుపుకుంటున్నామని చెప్పారు. కాబట్టి హిందీ ఉపాధ్యాయులు చెప్పే విషయాన్ని అందరూ జాగ్రత్తగా విని, హిందీ నేర్చుకోవాలని, అందువల్ల దేశవ్యాప్తంగా ఎక్కడికి వెళ్లినా కూడా మనకు ఇబ్బందులు ఉండవని అన్నారు.ఈ సందర్భంగా హిందీ ఉపాధ్యాయులు సురేష్ మరియు అనిత ల ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాలైన పోటీలు: వ్యాసరచన, పద్య పఠనం, చిత్రలేఖనం, కవితలు, కవి పరిచయాలు, ఉపన్యాసాలు, పాటలు, నృత్యాలు తదితర పోటీలు నిర్వహించి విజేతలకు, పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు.చివరగా హిందీ ఉపాధ్యాయులకు పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్ బయగాని, ఉపాధ్యాయులు జనార్ధనా చారి, దేవుల, శ్రీశైలం, నెహ్రూ,స్వప్న ,శౌరి, రమేష్ రెడ్డి,లెనిన్, ప్రసాదరావు, సారయ్య, జహేదాబేగం, బాబురావు, రాజకుమారి,సుధా, మంజుశ్రీ,పద్మ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు



శాయంపేట సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :
మండలంలోని దేవుని చెరువు, మరియు ప్రగతి సింగారం బ్రిడ్జి వద్ద నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు చేస్తున్నామని ఎంపీడీవో ఫణిచంద్ర అన్నారు.ఈ మేరకు పరకాల ఆర్డిఓ నారాయణ ఎమ్మార్వో సత్యనారాయణ, ఎస్సై ప్రమోద్ కుమార్, ఎంపీవో రంజిత్ కుమార్, పంచాయతీ సెక్రెటరీ రాజారాం తో కలిసి నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ఎలాంటి అవాంచనియ సంఘటనలు జరగకుండా ఏర్పాట్లను చేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.

## బి ఎల్ ఓ లు ఇంటింటి సర్వేలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు

-ఎమ్మార్వో సత్యనారాయణ

శాయంపేట సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి :
ఇంటింటి సర్వే చేసే బి ఎల్ వో లు నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలుతీసుకోబడుతుందని ఎమ్మార్వో కాల్వల సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో బిఎల్ఓల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూపర్వైజర్లు ప్రతిరోజు పర్యవేక్షించి బిఎల్ఓ లు రెండు రోజుల్లో ఇంటింటి సర్వే పూర్తిచేసేలా చూడాలని సూచించారు. ఇంటింటి సర్వేలో మరణించిన డబుల్ ఓటర్లను గుర్తించి ఫారం -7 ద్వారా తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు ఎం.ఆర్.ఐ శరత్ కుమార్ ఏ.ఆర్.ఐ రమేష్, సీనియర్ సహాయకులు అచ్చారావు, జూనియర్ సహాయకులు శైలజ, రాజు, రికార్డ్ అసిస్టెంట్ సత్యం, తులసి మోహన్, తదితర బిఎల్ఓ లు పాల్గొన్నారు.



# కమ్యూనిటీ భవనానికి భూమి పూజ

-పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి



నెక్కొండ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)

నెక్కొండ మండలం దిక్షకుంట గ్రామంలో మాల కులస్తులకు ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి సీడీఎఫ్ నిధులనుంది 5లక్షల రూపాయలతో కమ్యూనిటీ భవనం మంజూరు చేసారు. కమ్యూనిటీ భవనానికి పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి భూమి పూజ చేసినారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కిఅశోక్ నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ కుసుమ చెన్నకేశవులు చల్ల శ్రీపాల్ రెడ్డి దీక్షకుంట పార్టీ అధ్యక్షుడు మెరుగు కుమార్ స్వామి గ్రామ కాంగ్రెస్ నాయకులు పులి నవీన్ రాంబాబు కిరణ్ బిక్షపతి జమండ్ల రంజిత్ కారు కరుణాకర్ కారు పెద్ద నర్సయ్య కారు పర్షలు పొనకంటి ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ హిందీ దినోత్సవ వేడుకలు



గార్ల, సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)

గార్ల మండలంలోని సీతంపేట ఉన్నత పాఠశాల యందు ఈరోజు జాతీయ హిందీభాష దినోత్సవంను పురస్కరించుకొని ఈరోజు జెడ్పీఎస్ఎస్ సీతంపేట పాఠశాలలో హిందీ భాష దినోత్సవం నిర్వహించుకున్నాము. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వం, పాటలు, డాన్స్ పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు మరియు టీజీటీటీఎఫ్ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు చేతుల మీదుగా బహుమతులు అందజేసినారు. అనంతరం హిందీ ఉపాధ్యాయుడు ఏం భావసింగ్ గారి ని పాఠశాల ఉపాధ్యాయులు, మరియు టీజీటీటీఎఫ్ రాష్ట్ర నాయకులు బి. వీరు,మాలోత్ శివ,బి.భాస్కర్, భోజ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం వీరభద్రం మరియు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించినారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలో చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది.

## వాహనదారులకు జరిమానా

వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి జరిమానాలు విధించినట్లు ట్రాఫిక్ సిఐ కె రామకృష్ణ తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపి పట్టుబడ్డ 11 మంది వాహనదారులకు రూ. 9500లు మరియు మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడ్డ కేసులో 41 మందికి రూ. 62,900 లు జరిమాన విధించినట్లు తెలిపారు.

# గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా
- పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలిసి నిమజ్జన ప్రాంతాల పరిశీలన



వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):

గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే లతో కలిసి వరంగల్ నగరంలోని నిమజ్జన ప్రాంతాలైన చిన్న వడ్డేపల్లి చెరువు, కట్టమల్లన్న చెరువు, ఉర్సు చెరువు, కోట చెరువు, బెస్తం చెరువు ప్రాంతాల్లో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 16న నిమజ్జనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం గణేష్ నిమజ్జమం సులభంగా జరుగుటకు నిమజ్జన ప్రాంతాల్లో బ్యారీకేడింగ్ ను ఏర్పాటు చేయాలని, క్రేన్లు, విగ్రహాల నిమజ్జనానికి సరిపోను తెప్పలను సిద్ధంగా ఉంచాలని తెలిపారు. ఆయా నిమజ్జన ప్రాంతాల్లో శానిటేషన్, తగినంత హై మాస్ట్ లైటింగ్, మంచినీటి సౌకర్యం, ఏర్పాట్లు ఉండేలా చూడాలని జిడబ్ల్యూఎంసీ అధికారులను ఆదేశించారు. జిడబ్ల్యూఎంసీ, నీటిపారుదల, విద్యుత్, అగ్నిమాపక పోలీసు శాఖల అధికారుల సమన్వయంతో ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా చూడాలని అన్నారు. నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని, చెరువులో నీటి మట్టం ఎక్కువగా ఉన్నందున గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండేలా సంసిద్ధంగా ఉండాలని అన్నారు. అధికారులు సమన్వయంతో నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాట్లను పూర్తి చేసి విధులను నిర్వర్తించాలన్నారు. సిటీ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ నిమజ్జన ప్రదేశాలలో తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. వాహనాల రాకపోకలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా ప్రశాంతంగా నిమజ్జనం జరిగేలా అన్ని చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కావేటి కవిత, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి సలిమా, ఆర్డీఓ కృష్ణవేణి, బల్దియా ఉప కమిషనర్ కృష్ణారెడ్డి, జిడబ్ల్యూఎంసీ, నీటిపారుదల, విద్యుత్తు, పోలీసు , సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలి

టేకుమట్ల సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి న్యూస్



భారత రాజ్యాంగ రచయిత ప్రపంచ మేధావి అయిన బాబా సాహెబ్ అంబేద్కర్ స్మారక భవనం నిర్మాణం కోసం 10 గుంటల( భూమిని )స్థలం కేటాయించాలని టేకుమట్ల తహశీల్దార్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగం ద్వారా ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి స్మారక భవనం మండల కేంద్రంలో లేకపోవడం బాధాకరమని అన్నారు.. అంబేద్కర్ భవనానం లేక మహాలనీయుల జయంతులు మరియు వర్ధంతులు కార్యక్రమాలతో పాటు సమావేశాలు నిర్వహించుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.గతంలో మండల కేంద్రంలో 25 లక్షల రూపాయలు మంజూరు చేసి కట్టించడానికి స్థలం లేక ఆగిపోయిందని తెలిపారు.తహశీల్దార్ దళిత సంఘాలకు కార్యక్రమాలు నిర్వహించడానికి వెంటనే 10 గుంటల భూమిని కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మారపెల్లి కొంరయ్య టీఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎలుకటి రాజయ్య,అంబేద్కర్ యువజనసంఘం జిల్లా ప్రచారకార్యదర్శి గుర్రపురాజేందర్, మండలఅధ్యక్షుడు అరకొండరాజయ్య, మండల ఉపాధ్యక్షుడు మాడుగులవీరయ్య, ఏవైఎస్ టౌన్ అధ్యక్షుడు మచ్చ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్పూర్ గ్రామంలో మెడికల్ క్యాంపు.

హనుమకొండ కమలాపూర్, సెప్టెంబర్ 13 ( ప్రజాజ్యోతి):




హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం గోపాల్పూర్ గ్రామంలో ప్రస్తుత సీజనల్ వ్యాధుల దృష్ట్యా. గోపాల్ పూర్ గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది.కానిపర్తి పల్లె దవాఖాన డాక్టర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ డెంగ్యూ, చికెన్ గునియా, మలేరియా దోమ కాటు వలన వచ్చే రోగాల నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలకు తెలిపారు. అలాగే డ్రైడే కార్యక్రమం నిర్వహిస్తూ ఆయిల్ బాల్స్, టేమో పాస్ స్ప్రే , ఫాగింగ్ చేస్తూ వర్షం నీరునీరు నిలవకుండా ఆంటీ లార్వాల్ దోమల నివారణకై తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.86 మంది ప్రజలకు ఉచిత మందులు సరఫరా చేసి 12 మంది జ్వర బాధితులకు టెస్టులు చేసి నెగిటివ్ వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్,శనిగరం పల్లె దవాఖాన డాక్టర్ అరుణ్ కుమార్,, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, రాము, ANM సంపూర్ణ ,ఆశా కార్యకర్తలు శ్రీమతి, అనిత రమాదేవి,నిర్మల గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న వైద్యాధికారులు




-ప్రారంభోత్సవానికి పరిమితమై..నిరుపయోగంగా మారిన డాక్టర్ రెసిడెన్షియల్ క్వార్టర్

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ప్రజలకు వైద్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే సదుద్దేశంతో రూ. 19.50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన డాక్టర్ రెసిడెన్షియల్ క్వార్టర్ ను ప్రజా ప్రతినిధులు, వైద్యాధికారులు ఎంతో ఆర్భాటంగా ప్రారంభించారే తప్ప..నిరంతర వైద్య సేవల కోసం వైద్యాధికారులకు నిర్మించిన డాక్టర్ రెసిడెన్షియల్ క్వార్టర్ లో మాత్రం వైద్యాధికారులుండరు. దీంతో వైద్యాధికారులే ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పొడుస్తున్నట్లు మండలంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలంలో వైద్యాధికారి 24 గంటల పాటు ప్రజలకు అందుబాటులో ఉండి..వైద్య సేవలను అందించాలనే ప్రభుత్వ సంకల్పాన్ని నీరు గార్చడంతో మండల ప్రజలు వైద్యాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే స్పందించి ప్రజలకు వైద్యాధికారులు అందుబాటులో ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, డాక్టర్ కోసం నిర్మించిన రెసిడెన్షియల్ క్వార్టర్ నిరుపయోగంగా మారకుండా తగు చర్యలను తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.




# 317 జీవోసవరణ చేస్తూ స్థానిక జిల్లాలకు ఉపాధ్యాయులను పంపించుటలో ప్రభుత్వంతో కృషి చేస్తాం పి ఆర్ టి యు

**టేకుమట్ల సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి న్యూస్ :** మండలంలో పిఆర్ టియు తెలంగాణ సంఘంఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదులో భాగంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ గారి ఆధ్వర్యంలో సభ్యత నమోదు కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రాకేష్ రెడ్డి, ప్రధానకార్యదర్శి బుచ్చిరాములు,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుకోనేటి దయాకర్,జిల్లా అసోసియేట్ అధ్యక్షురాలువరహాల విజయశ్రీ ,టేకుమట్ల మండలం బాధ్యులు ఇంద్రగోపాల్,ఎండి అసిఫ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాలిట గొడ్డలిపెట్టు లాంటి317 జీవోను సవరణచేస్తూస్థానికత ఆధారంగావారిసొంత జిల్లాలకుపంపిస్తూ ఉపాధ్యాయులలో వెలుగులునింపడంలో పిఆర్టియు తెలంగాణ సంఘంఎంతగానో తోడ్పడుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఉమ్మడి సర్వీస్ సాధించుటలో ఎంతగానో కృషి చేస్తున్నామని ,దీని ద్వారా ఉపాధ్యాయులకు మండల విద్యాధికారులుగా,జూనియర్ లెక్చరర్లుగా మంచి పదోన్నతులు లభిస్తాయని,వీటినిసాధించుటలో హర్షవర్ధన్ రెడ్డిఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ని, కేంద్ర మంత్రిలనుఎల్లవేళల సంప్రదింపులు జరిపిస్తూ సమస్యలు నెరవేర్చుటలో అడ్డంకులను తొలగింప చేయుటకు ఎనలేని కృషి చేస్తున్నామని తెలియజేశారు.



అదేవిధంగా డిఏల ప్రకటన కొద్ది రోజులలోనే లభిస్తుందని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రాకేశ్ రెడ్డి,బుచ్చిరాములు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు తీర్చుటలో పిఆర్టియు తెలంగాణ సంఘం ప్రత్యేక కృషి చేస్తుందని 317 జీవో సమస్యలు సిపిఎస్ రద్దు ఉమ్మడి సర్వీసులు సాధించుటలో ముందుంటుందని పేర్కొన్నారు సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్స్ స్కేల్ సాధించుటలో ముఖ్యమంత్రి గారితో ప్రత్యేక శ్రద్ధతో కృషి చేస్తామని వారి జీవితాల్లో ఆనందం నింపడంలో తోడ్పడతామని పేర్కొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు

**పాలకుర్తి సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి )** సిపిఐ (ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి. కమ్యూనిస్టు ఉద్యమాలకు తీరనిలోటుని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న. మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు.శుక్రవారం మండల కేంద్రం లోని రాజీవ్ చౌరస్తాలో సీతారాం ఏచూరి మృతి కి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారం ఏచూరి బాల్య దశ నుంచి అభ్యుదయ భావాలతో ఎదిగరని అన్నారు.మార్క్సిస్టు భావజాలానికి కంకణ బద్ధులై పార్టీ జాతీయ కార్యదర్శిగా ఎదిగి జీవిత కాలంలో అనేక ప్రజా ఉద్యమ పోరాటాలను ముందుండి నడిపిదని తెలిపారు. కమ్యూనిస్టు ఉద్యమంలో జాతీయ నాయకుడిగా ఎదిగారని, పార్లమెంటులో నిర్వహించిన పాత్రను దేశంలో రాజకీయ పరిస్థితుల నెలకొన్న సమయంలో వారి పాత్ర కీలకంగా ఉండేదని తెలిపారు.నిత్యావసర ధరలు, రైతుల పట్ల అనేక ఉద్యమాలు పోరాటాలు చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు సోమసత్యం, ముస్కు ఇంద్రారెడ్డి, బెల్లి సంపత్, పనికిరా రాజు, భాస్కర్, రవి, వేల్పుల కొమురయ్య, రంజిత్, మచ్చ సోమయ్య, శేరిపల్లి కొమురయ్య, శాంత, రేణుక, ఎల్లమ్మ , రాములు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# " మహా గణపయ్యకి మహా నైవేద్యం "




**హనుమకొండ కమలాపూర్,సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి ):** కమలాపూర్ మండల కేంద్రం లోని విశ్వభారతి హై స్కూల్ లో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు వినాయకునికి మహా నైవేద్యం సమర్పించారు.ఇందులో భాగంగా 151 యొక్క రకాల ప్రసాదాలు సమర్పించామని. విశ్వభారతి హైస్కూల్ కరస్పాండెంట్ ఇంజపురి మధు బాబు అన్నారు. ఈ సందర్భంగా ఇంజపురి మధుబాబు మాట్లాడుతూ విశ్వ భారతి హై స్కూల్ లో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు గొప్ప స్థాయిలో ఉండాలని వినాయకున్ని ఈ సందర్భంగా కోరుకున్నామని ఆయన అన్నారు. కార్యక్రమం లో విశ్వ భారతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాజ్ కుమార్ మరియు ఉపాధ్యాయులు రాజు ప్రవీణ్ అరుణ, హరికృష్ణ, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

-కాంగ్రెస్ మండల అధ్యక్షులు తిరుపతి



**చిట్యాల సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి )** సిఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి అందజేశారు. శుక్రవారం మండలంలోని ముచినిపర్తి గ్రామ శివారు వెంకటేశ్వర్లపల్లి కు చెందిన వనపర్తి సదయ్యకు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి 60 వేల సీఎంఆర్ రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ ఏకు రవీందర్, గన్నారం సదానందం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ.

-ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ.

**చిట్యాల సెప్టెంబర్ 13 ( ప్రజా జ్యోతి )** మండలంలోని 24 గ్రామపంచాయతీలలో ఈనెల 14 నుండి 21 వరకు వార్డుల వారీగా ఓటరు జాబితాలో అభ్యంతరాలను సవరణ చేసుకోవచ్చని ఇన్చార్జ్ ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. ఈ మేరకు శు క్రవారం వివిధ గ్రామ పంచాయతీలలో వార్డుల వారీగా ఓటరు జాబితాను పంచాయతీ కార్యదర్శులు ప్రదర్శించారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటరు జాబితాలో సవరణ కోసం గ్రామపంచాయతీలో, పంచాయతీ కార్యదర్శి కి లికత పూర్వకంగా అభ్యంతరాలు తెలియజేయాలన్నారు .గ్రామ ప్రజలు ,ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## పిఆర్టియు నూతన కార్యవర్గం ఎన్నిక.




**వెంకటాపురం సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి) :**
ములుగు జిల్లా వెంకటాపురం మండలం గురువారం సాయంత్రం పిఆర్టియు మండల అధ్యక్షులు బి శ్రీనివాస్ ఇంటి వద్ద జరిగిన కార్యవర్గసమావేశానికిముఖ్యఅతిథులుగాజిల్లాఅధ్యక్ష,కార్యదర్శులు,కే.రమేష్,వై.యాకోబ్‌రెడ్డి,జిల్లామాజీ అధ్యక్షులు దేవులపల్లి.సత్యనారాయణ హాజరై మాట్లాడుతూ..పెండింగులో ఉన్న డిఏలను ప్రకటింపజేసి 50% ఫిట్మెంట్ తో కూడిన పిఆర్సిని ప్రకటించాలని,317 జీవోతో వచ్చిన ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా వారి సొంత జిల్లాలకు పంపాలని అన్నారు.కేజీబీవీ,సర్వశిక్ష అభియాన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు టైం స్కేల్ ఉత్తర్వులు జారీ చేసి,సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని అన్నారు.అనంతరం 2024 2026 సంవత్సరమునకు గానునూతనకార్యవర్గాన్నిఎన్నుకున్నారు.అధ్యక్షులుగాబి.శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శిగా జె.వీరన్న,ఉపాధ్యక్షులుగా రాజేశ్వరరావు,మహిళా ఉపాధ్యక్షురాలుగాబి.విజయశ్రీ,కార్యదర్శులుగాటి.వెంకటరమణ,బి.రమేష్,ఆర్థికకార్యదర్శిగాటీ.నాగేశ్వరరావు,ఉపాధ్యక్షులుగాజి.నాగిరెడ్డి,ఎల్.రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నామని శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా గణనాధునికి కుంకుమార్చన



**పాలకుర్తి సెప్టెంబర్ 13( ప్రజా జ్యోతి )**
మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో శుక్రవారం గజనన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వేదపండితుల మంత్రోచ్ఛరణ మధ్య గణనదస్వామిని తీరొక్క పువ్వులతో అలంకరణ చేసి మేళతాళలతో వైభవంగా పూజా సామగ్రి, మంగళ హారతులతో సంప్రదాయ పద్ధతిలో స్వామి వారి మండపం వద్ద కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించిన మహిళలు ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తమ్మి రమేష్ గౌరవ అధ్యక్షుడు ఛారగొండ్ల ప్రసాద్, చిలుకమరి సోమేశ్వర్, బొమ్మగాని ప్రదీప్ , సత్తి బాబు, రాము, భాను, ఉదయ్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**-ఏఈ అడ్డగట్ల ప్రమోద్**

**మొగుళ్లపల్లి సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి :**
రెండవ శనివారం విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల కారణంగా మొగుళ్లపల్లి, రంగాపూర్ విద్యుత్ ఉపకేంద్రాల పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ శాఖ ఏఈ అడ్డగట్ల ప్రమోద్ ఒక ప్రకటనలో తెలిపారు. మొగుళ్లపల్లి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు ఉదయం 8:00గంటల నుండి 10:00గంటల వరకు రంగాపూర్ విద్యుత్ ఉపకేంద్రంలోని పరిధిలోని గ్రామాలకు 11:00నుండి 1:00గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని అయన తెలిపారు.

# యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతులు

**తొర్రూరు, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)**
యుద్ధ ప్రాతిపదికన చెరువుల మరమ్మతులు చేపడుతున్నామని నీటిపారుదల శాఖ ఎస్ ఈ ఆర్ సుధీర్ తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని వెలికట్ట గ్రామ ఊర చెరువు కరకట్ట బలహీనంగా ఉండి ప్రమాదకరంగా మారడంతో ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.చేపట్టిన పనులను ఆ శాఖ ఉన్నతాధికారులు శుక్రవారం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ల ఆదేశాల మేరకు మండలంలోని వెలికట్ట, మాటేడు, హరిపిరాల చెరువుల కరకట్టల తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూచెరువు కరకట్ట బలంగా ఉంటే భూగర్భ జలాల వృద్ధి జరుగుతుందని తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల చెరువుల కరకట్టలు బలహీనంగా మారితే వాటికి తాత్కాలిక మరమ్మతులు చేపట్టామని తెలిపారు. తొర్రూరు మండలంలోని వెలికట్ట, హరిపిరాల, మాటేడు గ్రామాల్లోని చెరువుల్లో తాత్కాలిక మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు.చెరువు కట్టలు తెగితే విలువైన నీరు వాగులు, వంకల పాలవుతుందని తెలిపారు.చెరువు కట్టలను శాస్త్రీయంగా బలోపేతం చేస్తామని, చెరువులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపడతామని



తెలిపారు. ఇటీవల కురిసిన వర్షానికి చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయని, చెరువులు మత్తడి దూకుతూనే ఉన్నా.. ఎక్కడా కరకట్టకు ఇబ్బంది కలుగలేదన్నారు. దీంతో ఆయకట్టు రైతులు ఆనందంతో వ్యవసాయం చేసుకుంటూ దండిగా వరి ధాన్యాన్ని పండిస్తున్నారన్నారు.మండలంలోని చెరువు కరకట్టల బలోపేతం కోసం శాశ్వత పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.కార్యక్రమంలో ఈ ఈ ఆర్ రమేష్ బాబు, డీ ఈ సునీల్ కుమార్, ఏ ఈ శ్రీనివాస రావు, కాంగ్రెస్ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు దీకొండ శ్రీనివాస్, పార్టీ నాయకులు కొమ్ము సోమన్న, కొమ్ము ప్రభాకర్, లష్కర్ వెంకన్న, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుత వాతావరణంలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లుకు సిద్ధంగా ఉండాలి





**-సెప్టెంబర్ 17,న ఘనంగా ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లు**

**-జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)**
శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో గణేష్ నిమజ్జనం, ప్రజా పాలన దినోత్సవం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు రెవెన్యూ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, లతో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహబూబాబాద్ పట్టణంలో నిజాం చెరువు, తొర్రూరులో పెద్ద చెరువు, మరిపడలో మాకుల చెరువు, డోర్నకల్ బతుకమ్మ చెరువు, అలాగే గ్రామపంచాయతీ పరిధిలో సూచించిన చెరువులలో గణేష్ నిమజ్జనం ఏర్పాట్లు చేయడం జరిగిందని, శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్, సౌకర్యం, గజఈతగాళ్లను, లైఫ్ జాకెట్ లను, సిద్ధం చేసుకోవాలన్నారు.గణేష్ మండపాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, విద్యుత్ ప్రమాదాలు, తదితర విషయాలపై స్థానిక గణేష్ ఉత్సవ కమిటీలు, పోలీస్ రెవెన్యూ మున్సిపల్ గ్రామపంచాయతీ సిబ్బందిలతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఊరేగింపు జరిగే దారులను ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని చెరువుల వద్ద భారీ కేడ్స్, నిర్మించాలని, ట్రాఫిక్ రూట్ మ్యాపు ప్రకారం నిమజ్జనం నిర్వహించాలని సూచించారు, మండపాల వద్ద నిమజ్జనం జరిగే ప్రదేశాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు.నిమజ్జనంపై ప్రత్యేక బృందాలను షిఫ్టులవారీగా నియమించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సూచించబడిన చెరువులలో మాత్రమే నిమజ్జనం చేయాలని, ఎట్టి పరిస్థితుల్లో వాగులలో నిమజ్జనం చేయకూడదని సూచించారు.సెప్టెంబర్ 17,ప్రజాపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు జిల్లా



యంత్రాంగం పూర్తిగా సిద్ధంగా ఉండాలన్నారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం ముఖ్య అతిథి చేత జాతీయ జెండా ఆవిష్కరణ ఉంటుందని,అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగరవేయాలని, ఆరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని, వేడుకలకు వచ్చే అతిథులు,మీడియా ప్రతినిధుల కోసం ప్రత్యేక సిట్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు.ప్రోటోకాల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు పక్కా ప్రణాళికతో నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తొర్రూర్ ఆర్డీవో నరసింహారావు, ఎన్పీడీసీఎల్, జడ్పీ సీఈఓ నర్మదా, ఈఈ ఆర్ అండ్ బి, ఐ బి, భీమ్లా నాయక్, సమ్మిరెడ్డి, డిపిఓ హరిప్రసాద్, మున్సిపల్ కమిషనర్లు, ఎక్సైజ్ ఫైర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సూపర్డెంట్ మదన్ మోహన్, ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా...

**– ప్రజా సమస్యలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం...**

**డోర్నకల్ సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి):**
ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేస్తారా అని బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీపీ డిఎస్ బాలునాయక్, మానుకోట జిల్లా మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, ప్రశ్నించారు.బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కమిటి పిలుపులో భాగంగా శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ మాలోత్ కవితమ్మ పిలుపుమేరకు హైదరాబాద్ కు వెళ్లే క్రమంలో డోర్నకల్ పోలీసులు వారిని అక్రమంగా అరెస్టు చేసి డోర్నకల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు సరికాదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే దాడులు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు.ఓట్లు సీట్ల కోసమే తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలపై దృష్టిలేదని విమర్శించారు.హుజరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా పలు సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీసే విధంగా కాంగ్రెస్



పార్టీ ప్రవర్తిస్తుందని అన్నారు.రాష్ట్రంలోని ప్రజా ప్రతినిధులను బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను హౌస్ అరెస్ట్ చేసి ముందస్తుగా కార్యకర్తలను పోలీస్ స్టేషన్ కు తరలించడం సమంజసం కాదన్నారు.రాష్ట్రంలో నిరసన తెలిపే స్వేచ్ఛను రాష్ట్ర ప్రభుత్వం కాలరాయడం ప్రభుత్వ నిరంకుశత్వ పాలనకు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ లు పాండు నాయక్, సమ్మిరెడ్డి, గూగులోత్ శ్రీనివాస్,అంగోత్ మోహన్, మాజీ ఎంపిటిసి విజయ పాల్ రెడ్డి, తేజవత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆర్ఎంపి,పి.ఎం.పి దాడులను వెంటనే నిలిపివేయాలి

**–భారతీయ జనతా పార్టీ నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహా రాములు.**

**నర్సంపేట/ప్రజాజ్యోతి**
గ్రామీణ ఆర్.ఎం.పి. పి ఎం పి లపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దాడులను నిలిపివేసి వారికి అన్ని విధాల శిక్షణలు ఇచ్చి సర్టిఫికెట్స్ అందజేయాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కొంతమంది ఆర్ఎంపీలకు విడతల వారిగా శిక్షణలు ఇవ్వడం జరిగింది మరికొంతమంది ఆర్ఎంపీలకు శిక్షణ ఇవ్వవలసి ఉండగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డిదురదృష్టవశాత్తుమరణించినారు.గ్రామీణ ప్రాంతంలో ఆపద వస్తే సామాన్య మానవునికి మొదట గుర్తొచ్చేది ఆర్.ఎం.పి.ఎంవైద్యులు అనేది ప్రభుత్వం మర్చిపోకూడదు. ఇప్పుడు ఉన్న మంత్రులు ఎమ్మెల్యేలు వివిధ శాఖల అధికారులు ఆర్ఎంపీల వైద్యం చేసుకున్నారనిగుర్తుంచుకోవాలన్నారు. అప్పుడు లేని నిబంధన ఇప్పుడు ఎక్కడి నుంచి వచ్చిందని ప్రశ్నిస్తున్నాము. కరోనా కష్టకాలంలో ప్రభుత్వ అధికారులు ఎవరు దగ్గర పోలేని స్థితిలో ఉన్న ప్రాణాలు సైతం లెక్కచేయకుండా గ్రామీణ ఆర్ఎంపీలే ప్రాథమికంగా చికిత్సలు అందించి సంబంధిత వైద్యుల దగ్గరికి తీసుకెళ్లి వర్కా ప్రాణాలు కాపాడిన ఘనత వారిదే. ప్రస్తుతరణములో సామాన్య మానవుడు కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం చేయించలేక చేసుకోలేక డబ్బులు ఉండి లేక గ్రామీణ ప్రాంతాల్లో చేసుకుంటున్నారు.మారుమూల ప్రాంతంలో యాక్సిడెంట్ అవుతే



గాయమవుతే ప్రభుత్వ దావఖానకు వచ్చేవరకు ఆ బాధితుని పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవాలి అట్టి గ్రామీణ వైద్యుడు ప్రాథమిక చికిత్స చేసి దావఖానకు పంపించేందుకు రాత్రనకా పగలనకా కష్టపడుతున్నాడు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గ్రామీణ ప్రాంతాల్లో ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులపై దాడులు నిలిపివేసి వారి న్యాయమైన కోరికలను డిమాండ్లను తీర్చాలి. ప్రభుత్వం అధికారులు చేసే దాడులను నిలిపి వేసే దిశగా ఆదేశాలు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

# పెద్దంపల్లిలో గణపతి మండపంవద్ద అన్నదాన కార్యక్రమం

**టేకుమట్ల సెప్టెంబర్ 13 ప్రజాజ్యోతి న్యూస్**
మండలంలోని పెద్దపల్లి గ్రామంలో భక్త మండల ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నంమహా అన్నప్రసాద కార్యక్రమాన్ని టేకుమట్ల ఎస్సై ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై, గణపతికి ముక్కలు చెల్లించి ప్రారంభించారు. గ్రామంలోని వివిధ రంగాల్లో స్థిరపడిన వారు గ్రామస్తులు కలిసి చందాలు వసూలు చేసి ఈ మహాఅన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులంతా కలిసి పాల్గొని మహా అన్న ప్రసాదాన్ని స్వీకరించి గణపతి కృపకు పాత్రులయ్యారు. ఈ కార్యక్రమంలో బొంపల్లి రామారావు, వ్యాసనవేణిసతీష్ రావు,కొయ్యల చిరంజీవి,బొల్లి కొండ రాజన్న,అంబుల కుమారస్వామి,దాసరి భాస్కర్,పైడిపల్లి స్వామి,చిట్యాల సారయ్య,పోన్నమినేని ప్రవీణ్ రావు,కొడారి రాజు,పాకహరీష్ , దాసరిరాజు,బొంగోని సురేష్,జక్కుల కుమార్,కొడారికిరణ్ , బొల్లికొండహరీష్ గ్రామ పెద్దలు,యువకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# 108 రకాల నైవేద్యాలతో ప్రత్యేక పూజలు

**– సత్యం కంప్యూటర్స్ లో ప్రత్యేక పూజలు చేసిన గంట రవికుమార్**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**
నగరంలోని సత్యం కంప్యూటర్స్ ఎడ్యుకేషన్ సెంటర్ లో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. శుక్రవారం గణనాథునికి 108 రకాల ఫల, పిండి పదార్థాలతో నైవేద్యాలు సమర్పించారు. ఈ సందర్భంగా సత్యం కంప్యూటర్ ఎడ్యుకేషన్ సంస్థల అధినేత, బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో పూజిస్తే సకల కోరికలు నెరవేరుతాయని అన్నారు. గత 23 సంవత్సరాల నుండి తమ సంస్థలో నవరాత్రి వేడుకలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలంతా స్వామివారి కృపతో సుఖ సంతోషాలతో ఉండాలని గంట రవికుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో సత్యం కంప్యూటర్స్ సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోలింగ్లో పట్టుబడ్డ పటికి, బెల్లం




**నరసింహుల పేట సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)**
నరసింహుల పేట మండలం పోలీస్ ఎస్సై రెగ్యులర్ పెట్రోలింగ్లో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో వస్రాం తండా వైపు పెట్రోలింగ్ చేస్తుండగా వస్త్రంతండా గ్రామం శివారులో ఉన్న కొత్త తండ గ్రామంలో ఒక ఇంటిదగ్గర గుర్తు తెలియని వాహనం ఉండడంతో పోలీసు వారికి అనుమానం వచ్చి తనిఖీ చేయగా ఆ వాహనం ఆపిన ఇంట్లో 7.5 కింటాల నల్ల బెల్లం, 7.5 కింటలా బెల్లం పొడరు, ఒక కింటా పట్టిక డంపు చేసి ఉండడం గమనించిన ఎస్సై వెంటనే బెల్లంపటికీ మరియు వాటిని తరలిస్తున్న టాటా ఏసీ ట్రాలీ వాహనాన్ని అదుపులోకి తీసుకోవడం జరిగింది అనంతరం విచారణ జరుపగా వాహనం యజమాని పేరు కోటేష్ మరియు రమేష్, గోల్ తండా గ్రామానికి చెందినవారుగా గుర్తించడం జరిగింది. వెంటనే అతనిని అదుపులోకి తీసుకొని వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది అని స్థానిక ఎస్సై సురేష్ తెలిపారు.

## నెక్కొండ పీఏసీఎస్ లో పెద్ద ఎత్తున అక్రమాలు

**-సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేపట్టాలి**

**-సోషల్ మీడియా మండల కన్వీనర్ తిరుపతి రెడ్డి**

నెక్కొండ సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి)



నెక్కొండ పట్టణంలోని పీఏసీఎస్ లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయి రుణం మాఫీ యాసంగి పంట లలో అవినీతికి పాల్పడ్డారు 20000, 50,000 60,000 తీసుకున్న వారికి కూడా లక్ష రుణమాఫీ జరిగింది, బ్యాంక్ ఖాతా లేనివారికి కూడా రుణమాఫీ సొసైటీ అధికారుల తీరు వల్ల ఎంతో మంది రైతులు పంటరుణమాఫీ కాకుండా నష్టపోతున్నారని కొందరు రైతులు ఆరోపిస్తున్నారు, రైతులకు సంబంధించిన ఎరువులల్లో కూడా కోట్ల రూపాయల లో అవినీతి ఉందని, అధికారుల అండతోనే సొసైటీ లో అక్రమాలకు పాల్పడ్డారని.ఇందులో అందరూ వాటాలు పంచుకుంటున్నారు అని ఇటీవల సొసైటీలపై వచ్చిన ఆరోపణలను బట్టి ఇదిస్పష్టంగా తెలుస్తోంది. 20000 తీసుకున్న రైతుకు లక్ష రుణమాఫీ వచ్చిందని ఫోన్లలో మెసేజ్ లు రావడంతో, ఆందోళన చెందారు ఇప్పటికీ రైతుల వద్ద వచ్చిన మెసేజ్ లతో సహా రైతులు ఉన్నారని, ఇవే కాకుండా పిఎసిఎస్ కి సంబంధించిన ప్రతి దాంట్లో అవినీతి ఉందని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా కలెక్టర్ సంబంధించిన అధికారులు డీసీసీబీ చైర్మన్ తక్షణమే స్పందించి విచారణ చేపట్టి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కన్వీనర్ తిరుపతి రెడ్డి, అధికారులను కోరుచున్నాడు.

## గణపతి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన ఎస్సై



టేకుమట్లసెప్టెంబర్ 13 ప్రజాజ్యోతిన్యూస్

మండలకేంద్రంలో వినాయకనిమజ్జనం లో భాగంగా ఎస్సై గోగికారిప్రసాద్ రామకృష్ణాపూర్(టీ) గ్రామశివారులో ఉన్నటువంటి చెరువు వద్దముళ్ళచెట్లను, చెట్లపొదలను జెసిబి తో తొలగించారు. చెరువులోవివిధ గ్రామాలకుచెందిన సుమారుపది వినాయకుని విగ్రహాలు నిమజ్జనం జరుగుతాయని వివరించారు. నిమజ్జనంప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటిగొడవలకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలోగణేష్ ఉత్సవకమిటీ అధ్యక్షులుబోండ్ల మహేష్,అచ్చే సంతోష్,మాజీ సర్పంచ్ గునిగంటి మహేందర్,పోలీస్ సిబ్బందిసుమన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఏసీపీ భీమ్ శర్మ.

**-అన్నదానం కార్యక్రమాన్ని చేపట్టిన లక్ష్మి యాదయ్య దంపతులు.**

స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 13 ( ప్రజాజ్యోతి ) :

నియోజకవర్గం కేంద్రంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఘనంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని రైల్వే గేటు సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద శివరాత్రి లక్ష్మి యాదయ్య దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ భీమ్ శర్మ, సీఐ గుజ్జేటి వేణు, లు ముఖ్య అతిధిగా విచ్చేసి పూజలో పాల్గొని భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వినాశనకర విధానాల వల్లే రైతు ఆత్మహత్యలు

**-రైతుల పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలి**
**-రైతులందరికీ బేసరత్తుగా రెండు లక్షలు రుణమాఫీ ఇవ్వాలి**
**తక్షణమే రైతు భరోసా డబ్బులను రైతుల ఎకౌంట్లో జమ చేయాలి**
**-రైతుల సాగులో ఉన్న భూములను డిజిటల్ సర్వే చేపట్టి రికార్డుల్లో నమోదు చేయాలి**
**-వరంగల్ కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నాలో ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్**




నర్సంపేట/ప్రజాజ్యోతి

రైతుల వ్యవసాయం దివాలా తీసి అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకోవడానికి ప్రధాన కారణం పాలకుల వినాశనకర విధానాలేనని అఖిల భారత రైతు సమైక్య (ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. రైతాంగాన్ని రక్షించి దేశాన్ని కాపాడాలంటే తక్షణమే కనీస మద్దతు ధరల చట్టం రైతు రుణముక్తి చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) జాతీయ కమిటీ పిలుపుమేరకు రైతాంగ సమస్యలు పరిష్కరించాలని వరంగల్ కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించి పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు పంటలు పండించడానికి అయ్యే ఉత్పత్తి ఖర్చులు విపరీతంగా పెరిగి పంటల దిగుబడి తగ్గి పండిన పంట ధర లేక తెచ్చిన అప్పులు కట్టలేక రైతాంగం సంక్షోభంలో కూరుకుపోయి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారని ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగాన్ని కాపాడి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు తగిన సహకారం అందించాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా విధానాలను రూపకల్పన చేసి రైతులు వ్యవసాయం చేయలేని స్థితికి నెట్టివేస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కనీసం ఎన్నికల్లో ఇచ్చిన హామీలనైనా చిత్తశుద్ధితో అమలు చేస్తారని ఆశపడితే అది అడియాశగానేమిగులుతుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో లక్షలాది మంది రైతాంగం రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దుచేసి మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలను తీసుకురావాలని సంవత్సరం పైగా పోరాడితే రాతపూర్వక హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం ఆచరణలో విస్మరించడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా తక్షణమే డాక్టర్ స్వామినాథన్ కమిషన్ సిఫారసులను దృష్టిలో ఉంచుకొని రైతులు పండించే అన్ని పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేయాలని కోరారు. రైతులకు హాని కలిగించే కేంద్ర విద్యుత్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పుడు కుంటి సాకులతో రెండు లక్షల రుణమాఫీని అమలు చేయకుండా మోసం చేస్తుందన్నారు. రైతుల పెట్టుబడికి ఉపయోగపడే రైతు భరోసాను నేటికీ అమలు చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భూమాత పేరుతో కొత్త రెవిన్యూ ముసాయిదాను తీసుకువచ్చిన ప్రభుత్వం రైతుల కమతాలవారీగా డిజిటల్ సర్వే చేపట్టడానికి ఎందుకు వెనుకడుగు వేస్తుందో అర్థం కావడం లేదన్నారు. అకాల అధిక వర్షాలతో రైతాంగం వేసిన పంటలు దెబ్బతిని తీవ్రంగా నష్టపోయారని అలాంటి వారిని ఆదుకునేందుకు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలన చేసి ఎకరాకు కనీసం 30 వేల రూపాయల సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం, ఎన్నికల హామీలను అమలు చేయడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పూనుకోవాలని లేకపోతే రైతాంగ ఉద్యమాలు ఉధృతం కాక తప్పదని హెచ్చరించారు. అనంతరం రైతాంగ సమస్యల డిమాండ్లతో కూడిన మెమోరాండాన్ని కలెక్టర్ సమర్పించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర బాధ్యులు గోనె కుమారస్వామి, ఎఐసిటియు రాష్ట్ర గౌరవాధ్యక్షుడు నర్ర ప్రతాప్, ఏఐకేఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, రాష్ట్ర నాయకులు నాగేల్లి కొమురయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కేశెట్టి సదానందం జిల్లా నాయకులు ఐతం నాగేష్ అల్లి సాబ్ సోమిడి రవి మల్లేష్ సారయ్య సాంబయ్య భారతి మాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# 108 ప్రసాదాలతో ఘణంగా పదో వార్డులో గణపతికి పూజలు

నర్సంపేట/ప్రజాజ్యోతి



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోగల పదో వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమంలో భాగంగా గణపతికి ఇష్టమైన 108 ప్రసాదాలతో వార్డులోని మహిళలు, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్, పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే ఘనంగా జరిపించడం జరిగింది,కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ. గణపతికి ఇష్టమైన 108 ప్రసాదాలతో చాలా ఆనందముగా ఉన్నదని తెలియజేశారు. నర్సంపేట నియోజకవర్గంలోని ప్రజలందరూ ప్రత్యేకముగా పదో వార్డు ప్రజలు ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని, ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో, వ్యాపారంలో, విద్యలో ప్రతి ఒక్కరూ రాణించాలని ఎటువంటి విఘతము కలుగకుండా ఆ విఘ్నేశ్వరుని కోరుకొని ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొని సహకరించిన వార్డులోని మహిళలను యువతను కౌన్సిలర్ అభినందించారు .ఇట్టి పూజా కార్యక్రమంలో తాళ్ళపెల్లి కళ్యాని, నాగిశెట్టి ప్రణీత, ఎదురబోయిన రమ , మౌనిక, అదర్సండె రమదేవి, రావిళ్ళ పద్మజ, రావిళ్ళ సుమతి,దూసరి సంపూర్ణ, పసరుగొండ మానస, కటకం రాజకళ , తౌటం వెన్నెల, బొల్లా సుమ, గందె కోటేశ్వరి, బెజ్జంకి మౌనిక, రాళ్ల బండి సరోజన, కొలువుల వసంత, కొలువుల కోకిల, బత్తుల లక్ష్మి దేవి, కొలపద్మ, వార్డులోని ప్రజలు మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# భక్త మార్కండేయ శివాలయం ట్రస్టు ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)

శ్రీ భక్త మార్కండేయ శివాలయం ట్రస్టు(మహబూబాబాద్ రిజిస్టర్ నెంబర్ 54/2024) ఆధ్వర్యంలో భాగంగా గణేష్ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కౌన్సిలర్ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ చిట్యాల జనార్ధన్ పాల్గొన్నారు. ఇందులో సుమారు 500 వరకు భక్తులకు అన్నదానము అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్టు అధ్యక్షులు ముల్కా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి కట్ట యాదగిరి,కోశాధికారి కట్ట పుల్లయ్య, ఎన్నికల అధికారులు అనుమాల వెంకటేశ్వర్లు,హోమాకుల రాజేశ్వర్ గారు, హాజరయ్యారు. ఉపాధ్యక్షులుగా కైరం కొండ వీరన్న,ముల్కా మురళి, ట్రస్టు సలహాదారులు కస్తూరి మల్లయ్య, కస్తూరి చంద్రమౌళి, అన్నదాన కమిటీ అధ్యక్షులు కోమటి శ్రీనివాస్,కావటం శ్రీనివాస్, పూరపాటి ఆదినారాయణ, రవణబోయిన ప్రకాష్, మోత్కూరి రాంబాబు, వడ్డేపల్లి రాజేందర్, పాల్గొన్నారు.

## మహబూబాబాద్ గీతాంజలి హైస్కూల్ లో బృందగీతాల పోటీలు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)

భారత్ వికాస్ పరిషత్ మానుకోట శాఖ వారి ఆధ్వర్యంలో జాతీయ బృందగీతాల పోటీలు 2024 శుక్రవారం ఐఎంఏ హాల్ పత్తిపాక రోడ్ మహబూబాబాద్ లో జరిగాయి ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సతీష్ గౌడ్ ప్రెసిడెంట్ బివిపి తెలంగాణ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నేషనల్ గ్రూప్ సాంగ్ కాంపిటీషన్లో (తెలుగు మరియు జానపద విభాగము)గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ విద్యార్థిని విద్యార్థులు అద్భుతమైన పాటలతో అందరినీ ఆకట్టుకోని ద్వితీయ బహుమతిని గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గీతాంజలి హై స్కూల్ మహబూబాబాద్ డైరెక్టర్ కె రామకృష్ణ పిల్లలు అన్ని విషయాల్లో ముందుండి విజయం వైపు నడవాలని శుభాకాంక్షలు తెలిపి అభినందించారు కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎంఎం రావు వైస్ ప్రిన్సిపాల్ మంజుల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొని పిల్లల్ని అభినందించారు.



# వరద బాధితులకు చిట్టి చేతులతో పెద్ద సాయం: ప్రిన్సిపాల్ ఎల్ ఎన్ రాణి

డోర్నకల్ సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి:

మహబూబాబాద్ జిల్లా సీరోలు మండల కేంద్రంలోని, ముంపు ప్రాంతంలో ఒకటైన మోదుగడ్డ తండా, దుబ్బగడ్డ, ములకలపల్లి గ్రామాలు, ఆకేరు వరద తాకిడికి 250 కుటుంబాలు సర్వం కోల్పోయారు. అది గ్రహించిన సెయింట్ ఆగ్నెస్ ప్రిన్సిపాల్ ఎల్ ఎన్ రాణి అధ్యక్షతనలో 250 కుటుంబాలకు , బట్టల పంపిణీ చేసి ఆసరాగా నిలిచారు. టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో బాధితుల ఇంటికి వెళ్లి ధైర్యంగా ఉండాలని అధైర్య పడోద్దని బాధితుల కుటుంబాలకి భరోసానిచ్చారు.అంగన్వాడి కేంద్రాల్లో ప్రైమరీ పాఠశాలలో నోట్ బుక్కులు పెన్నులు, పిల్లలకు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎల్ ఎన్ రాణి మాట్లాడుతూ కష్టకాలంలోనే సహాయం చేసేవారిని మంచి మనసుతో పలకరించే వారిని ఎల్లవేళలా ప్రజలు గుర్తుంచుకుంటారని వారు తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఇలాంటి సంఘటనలు రావడం చాలా దురదృష్టకరమని వరదల్లో సర్వంకోల్పోయి. సహాయం కోసం ఎదురుచూస్తున్న బాధితులను అందర్నీ ఆదుకోవడం మనందరి బాధ్యత అని వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరూ వరద బాధిత కుటుంబాలకు చేయూతనివ్వాలని మీడియా సమావేశంలో వారు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ జువ్వాజి రాంప్రసాద్ మాట్లాడుతూ 250 కుటుంబాలకు బట్టలు పంపిణీ చేసినందుకు సెయింట్ ఆగ్నెస్ స్కూల్ యాజమాన్యానికి ములకలపల్లి గ్రామప్రజలతరఫునుంచికృతజ్ఞతలుతెలియజేశారు. ఈకార్యక్రమంలో,టీచర్స్,నవీన్,నాగరాజు,మోహన్‌రాజ్,గీత,ఝాన్సీరాణి,శోభ,మైకల్‌హృదయంరాజ్,శరత్,నరేష్,కృష్ణ,రమణ,మధు,స్వామి,విద్యార్థినివిద్యార్థులుతదితరులు పాల్గొన్నారు.




# పోలీస్ వారి హెచ్చరిక.

- వినాయక మండపాల వద్ద డీజేలకు అనుమతి లేదు.

-వెంకటాపురం సి.ఐ బందారి.కుమార్.

వెంకటాపురం సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):



ములుగు జిల్లా వెంకటాపురం మండలం గ్రామాలలోని వినాయక చవితి ఉత్సవాల నిర్వాహకులకు శుక్రవారం వెంకటాపురం సి.ఐ బందారి.కుమార్ హెచ్చరికను జారీ చేశారు.వెంకటాపురం సర్కిల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని అన్ని గ్రామాలలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా డి.జె సౌండ్ సిస్టమ్ లను పెట్టడానికి పర్మిషన్ లేదని అన్నారు. ఉత్సవ కమిటీ నిర్వాహకులు,సభ్యులు ఎవరూ కూడా మీ యొక్క గణేష్ మండపాల వద్ద డి.జె సౌండ్ సిస్టమ్ లను పెట్టరాదని,అదేవిధంగా వినాయక నిమజ్జనం రోజున ఊరేగిస్తున్నప్పుడు కూడా డి.జె సౌండ్ సిస్టమ్ లను పెట్టకూడదని అన్నారు. పైన తెలిపిన సూచనలు పాటించి పోలీసు వారికి సహకరించగలరని,లేని యెడల పోలీస్ వారు తీసుకునే చర్యలకు నేరుగా బాధ్యులవుతారని తెలిపారు.

## మాజీ జడ్పీటిసిని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



మహాముత్తారం,సెప్టెంబర్ 13. ప్రజాజ్యోతి

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జడ్పీటిసి లింగమల్ల దుర్గయ్య తల్లి సమ్మక్క ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పక్కల సడవలి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశిరాజ్, మండల పార్టీ జనరల్ సెక్రెటరీ మోత్కూరి రవి, మీనాజీపేట మాజీ సర్పంచ్ ఓలపు శంకరయ్యలు పరామర్శించి సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, చాకినాల రాజయ్య,కోరుకొప్పుల లింగయ్య, తిరుపతి, మల్లారెడ్డి,యు జన కాంగ్రెస్ నాయకులు పక్కల రాజబాపు, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ మండపం వద్ద కుంకుమ పూజ కార్యక్రమం

గంగారం సెప్టెంబర్ 13 (ప్రజా జ్యోతి)

గంగారం మండలం పెద్దఎల్లపురం గ్రామంలో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలోశుక్రవారం సామూహిక కుంకుమార్చన పూజ గణపతి హోమం కార్యక్రమానికి గ్రామంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పూజా కార్యక్రమం నిర్వహించారు అనంతరం స్వామిని దర్శించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అర్చకులు కాసుల కృష్ణమాచారి ఆధ్వర్యంలో కుంకుమ పూజ ఎంతో భక్తి శ్రద్ధలతో మహిళలు నిర్వహించారు అనంతరం గ్రామంలోని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని హోమం వెలిగించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ కమిటీ సభ్యులు, భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ కార్యదర్శి ఏచూరికి ఘనంగా నివాళులు అర్పించారు



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 13( ప్రజాజ్యోతి)**

సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి గురువారం అనారోగ్యంతో మరణించడం సిపిఎం పార్టీకి,దేశం ప్రజలకు తీరని లోటని సిపిఐ పార్టీ జన గామ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ఆధ్వర్యంలో సంతాప కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ జనగామ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న పాల్గొని సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ నాయకులు జనార్ధన్,నాగరాజు, మధు,పాతూరి సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించండి..

- ప్రమాదాలను నివారించండి
- డిపో మేనేజర్ బి ధరమ్ సింగ్





**ఆత్మకూర్,సెప్టెంబర్13,ప్రజాజ్యోతి:**

ప్రైవేటు వాహనాలలో ప్రయాణించి ప్రమాదాలను కోరి తెచ్చుకోవద్దని ఆర్టీసీ బస్సుల్లోనే సురక్షిత ప్రయాణం చేయాలని హనుమకొండ డిపో మేనేజర్ బి ధరమ్ సింగ్ అన్నారు. శుక్రవారం పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాలనుసారం వరంగల్ బస్టాండ్ నుంచి అక్కంపేట అగ్రంపాడు చౌల్లపల్లి మీదుగా ఆత్మకూరు వరకు నూతన బస్ సర్వీసును డిపో మేనేజర్ ధరమ్ సింగ్, తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, డిపో పి ఆర్ ఓ రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కర్ల రాధిక రాజు గౌడ్, మాజీ సర్పంచ్ కంచె రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ధరమ్ సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్టీసీ బస్సుల్లో సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బొమ్మగని భాగ్య రవి గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రవీందర్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు ధర్మేందర్, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల వల్ల కలిగిన నష్ట వివరాలను సమర్పించండి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా




**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**

ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన జరిగిన నష్టాలకు సంబంధించిన వివరాలను వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి సంబంధిత శాఖల అధికారులతో భారీ వర్షాల వలన కలిగిన నష్టం అంచనాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లాకు రూ.3 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. వర్షాల వల్ల కలిగిన నష్టానికి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఈ నిధులను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికారులు జరిగిన నష్టం వివరాలు, చేయాల్సిన పనులకు ఎన్ని నిధులు అవసరమో తగిన ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని కోరారు. నష్టం జరిగిన ప్రాంతాలలో త్వరగా పనులను ప్రారంభించి వాటిని పూర్తి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ రామిరెడ్డి, జిల్లా ఆర్ అండ్ బి అధికారి జితేందర్ రెడ్డి, టిజి ఈడబ్ల్యు ఐడిసి ఈఈ నరేందర్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి సారంగం, కలెక్టరేట్ పర్యవేక్షకులు చంద్ర శేఖర్ మరియు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కార్యకర్తలు.. ప్రజలను కలవనివ్వరా






- ప్రజా పాలన అంటూనే ప్రతిపక్షాలను అణిచివేస్తున్నారు
- ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- పోలీసుల నిర్బంధంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం

**హన్మకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):**

బిఆర్ఎస్ నాయకులను కార్యకర్తలను ప్రజలను కలవనివ్వరా అని ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, టిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ పోలీసులను ప్రశ్నించారు.పార్టీ ఫిరాయింపుల వివాదంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి, మాజీ మంత్రులు అరెస్టులు, నిర్బంధాలు, వారి పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడుతున్న క్రమంలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో వినయ్ భాస్కర్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా అని పోలీసులను ప్రశ్నించారు. పార్టీ కార్యాలయంలోకి వచ్చేవారి వివరాలు ఎందుకు తీసుకుంటున్నారని పార్టీ కార్యాలయం గేట్లను ఎందుకు మూసివేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. తెలంగాణలో ప్రజా పాలన అంటూనే పోలీసులతో ప్రతిపక్షాలను అణిచివేసి దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సేపు పోలీసులకు, పార్టీ శ్రేణులకు మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలోనే హనుమకొండ జిల్లాలోని పరకాల, ఆత్మకూర్ ప్రాంతాలలో సైతం బి ఆర్ ఎస్ నాయకులను గృహనిర్బంధం చేశారు.

# గొర్రెల మందపై కుక్కల దాడి



- 16 గొర్రెలు మృతి
- గేద మృతి
- ఆర్థికంగా నష్టపోయిన గొర్రెల కాపరి వంశీ
- ప్రభుత్వమే ఆదుకోవాలి

**ఆత్మకూరు,సెప్టెంబర్ 13,ప్రజాజ్యోతి:**

గొర్రెల మందపై కుక్కలు మూకుమ్మడిగా దాడి చేయడంతో 16 గొర్రెలు, ఒక గేద మృతి చెందిన సంఘటన అక్కంపేట గ్రామంలో చోటుచేసుకుంది.శుక్రవారం బాధితుడు గోనె వంశీ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి ఆత్మకూరు మండలం అక్కంపేట గ్రామానికి చెందిన వంశీ బతుకు తెరువు కోసం కులవృత్తిని నమ్ముకొని గొర్రెలను పెంచుకుంటున్నారు.గురువారం సాయంత్రం మేపుకొని వచ్చి ఇంటి వద్ద ఏర్పాటు చేసిన దొడ్డిలో ఉన్న గొర్రెల మందపై అర్ధరాత్రి గ్రామంలోని కుక్కలు మూకుమ్మడిగా ఒకేసారి దాడి చేయడంతో గొర్రెల అరుపులు విని బయటకు వచ్చి చూచే వరకు కుక్కలు గొర్రెల పై దాడి చేస్తున్నాయి.వెంటనే కర్రలతో కుక్కలను తరిమికొట్టాము. అప్పటి వరకే 16 గొర్రెలు మృతి చెంది ఉన్నాయి. అలాగే పాడి గేదె కూడా కుక్కల దాడితో మృతి చెందినట్లు బాధితుడు తెలిపారు. గ్రామంలో కుక్కలు సైన్య విహారం చేస్తున్నాయని అధికారులకు పలుమార్లు తెలిపిన కూడా పట్టించుకోవడంలేదని బాధితులు వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. 16 గొర్రెలు పాడి గేదె మృతి చెందడంతో రెండు లక్షల పైన ఆర్థికంగా నష్టపోయానని నాకున్న ఉపాధిని కోల్పోయానని బాధితుడు రోదిస్తూ తెలిపాడు. అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటే నాకు ఈ నష్టం కలిగేది కాదని గోనె వంశీ ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పరిశీలించి ప్రభుత్వం ద్వారా తనకు న్యాయం జరిగేలా చూడాలని బాధితుడు వంశీ అధికారులను కోరారు.

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్13 (ప్రజాజ్యోతి):**
అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో విభాగాల ఉన్నతాధికారులతో అభివృద్ధి పనుల పురోగతి పై కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే తో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పలు పథకాల కింద నగరం లో చేపట్టబడి కొనసాగుతున్న ఇంజనీరింగ్ విభాగానికి చెందిన సివిల్ ఎలక్ట్రికల్ పనులతో పాటు శానిటేషన్ విభాగ పనితీరు, ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా సకాలంలో నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ సి హెచ్ రాజేందర్ రెడ్డి, ఎస్సీలు ప్రవీణ్ చంద్ర, రాజయ్య, సి ఎం హెచ్ ఓ డా.రాజేష్, సెక్రటరీ విజయలక్ష్మి, బయాలజిస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ ఓ శంకర్ లింగం, హెచ్ ఓ రమేష్, ఇన్చార్జి సిపి రవీంద్ర రాడేకర్, ఈ ఈ లు డిఈ లు తదితరులు పాల్గొన్నారు.




# బాలికల బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం

**- అక్రమ రవాణాను అరికడదాం**
**- యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కంట్రోల్ సిఐ వెంకన్న**

**ఆత్మకూర్,సెప్టెంబర్13,ప్రజాజ్యోతి:**
బాలికల అక్రమ రవాణా అరికట్టి వారికి బంగారు భవిష్యత్తు ఇద్దామని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కంట్రోల్ సిఐ వెంకన్న అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండలం పెద్దాపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో చైల్డ్ హెల్ప్ లైన్, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ కంట్రోల్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో సిఐ వెంకన్న మాట్లాడుతూ అక్రమ మానవ రవాణాను అరికట్టే విధానాలను విద్యార్థులకు వివరించారు. బాలికల బంగారు భవిష్యత్తు కోసం అందరు కృషి చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ప్రిన్సిపల్ దామెర అనిత, ఏఎస్ఐ భాగ్యలక్ష్మి, అవల్దార్ నరేందర్ కుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మావతి, చైల్డ్ లైన్ సభ్యులు రమేష్ విజయ్ దామోదర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఫ్లాష్ ఫ్లాష్ పాపం పసికందు.



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)**
కురవి గేట్ వద్ద 15 రోజుల ఒక వ్యక్తి తన వాహనమైన టెంపోతో అతి వేగంతో ఇష్టమొచ్చినట్లు వాహనాన్ని నడుపుకుంటూ 5 వాహనాలను తగులుకుంటు పోయాడు.. ఆ ఘటనలో ముగ్గురు నలుగురు వ్యక్తులు గాయపడగా గంగాల సంతోష్ శుక్రవారం నాడు చనిపోవడం జరిగింది. ఆక్సిడెంట్ జరిగి 15 రోజులు గడిచినా పోలీసులు అతనిని ఇంకా పట్టుకోలేదని కనీసం ఇంతవరకు అతని వివరాలు కూడా తెలుసుకోలేదని మృతుని బంధువులు రోడ్డుపై ధర్నా చేపట్టారు. తమకు న్యాయం చేయాలని న్యాయం జరిగే వరకు ఇక్కడ నుండి కదిలేది లేదని మృతుని బంధువులు రోడ్డుపై బైఠాయించారు. పెళ్లయిన 10 ఏళ్ళ తర్వాత దంపతులకు సంతానం అందగా మృతునికి 9 నెలల బాబు ఉన్నారు. ముక్కుపచ్చలారని తమ పాప పరిస్థితి ఏంటని మృతుని బంధువులు ప్రశ్నిస్తున్నారు .



# అక్రమంగా నిల్వ ఉంచిన కంట్రోల్ బియ్యం పట్టివేత

**నెక్కొండ సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి)**
అక్రమంగా నిల్వ ఉంచిన 200 బస్తాల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్టు నెక్కొండ సీఐ చంద్రమోహన్ తెలిపారు. వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని అప్పల్రావుపేట గ్రామానికి చెందిన గోనె ఆనందం అనే వ్యక్తి తన వ్యవసాయ బావి వద్ద పిడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలించడానికి నిల్వ చేశారన్న పక్కా సమాచారంతో సిఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో దాడి చేయగా 1.60 వేల రూపాయల విలువ గల 200 బస్తాల బియ్యం పట్టుబడినట్లు తెలిపారు. పట్టుబడిన బియ్యాన్ని నర్సంపేట సివిల్ సప్లై కార్యాలయానికి తరలించి సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో సిబ్బంది సోమ్లా నాయక్,మోహన్, రమేష్ పాల్గొన్నారు.

# నిమజ్జనంలో ప్రతి ఒక్కరు జాగ్రత్తలు వహించాలి.

**-మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి.**
ఈనెల 16 న వినాయక నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పరకాల చాలి వాగును సందర్శించిన పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోదా అనిత రామకృష్ణ. వారు మాట్లాడుతూ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని పిల్లలు గానీ, పెద్దలు గాని లోపలికి వెళ్లకుండా చూడాలని అన్నారు. నిమజ్జనంలో ఏలాంటి అపశృతులు జరగకుండా మున్సిపాలిటీ సిబ్బంది తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ,మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్ కుమార్, పసుల లావణ్య రమేష్, పంచగిరి జయ హరి, బండి రాణి సదానందం గౌడ్, ఏకు రాజు, మున్సిపల్ ఈ ఈ రోహిత్, మున్సిపల్ ఎస్సై సురేష్, బిల్ కలెక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు సేఫ్టీ మోకు శిక్షణ.



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి.**
హనుమకొండ జిల్లా పరకాల నియోజక వర్గంలోని అన్నీ మండలల గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం సేఫ్టీ మోకు శిక్షణ కార్యక్రమం పరకాల పట్టణంలో ఆలూరు కోటయ్య, వంగ పవన్, నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబి సిడిఓ లక్ష్మణ్, అధ్వర్యంలలో ఆప్కారి సిఐ తాతాజీ, హెచ్ డబ్ల్యు ఓ వెంకట రాజం , రవి, పరకాల మండలం తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం అధ్యక్షుడు మార్క రామన్న గౌడ్, ఆత్మకూరు అధ్యక్షులు జనగాని భిక్షపతి గౌడ్, సంజీవు గౌడ్, రంజిత్ గౌడ్ వివిధ మండలల అధ్యక్ష, కార్యదర్శులు, గీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాయపర్తి పి. హెచ్ సిని తనిఖీ చేసిన డిహెచ్ఎంవో డాక్టర్ లలిత దేవి.

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి.**
రాయపర్తి పి. హెచ్ సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య అధికారిణి డాక్టర్ లలితదేవి పి. హెచ్. సి లో అందుతున్న సేవలను పరిశీలించారు.మందుల స్టాక్ , ల్యాబ్, రికార్డ్ లను పరిశీలించి సిబ్బందిని పని తీరును మెరుగు పరచుకోవాలని హెచ్చరించారు. వర్షాకాలంలో గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలి ప్రజలు జ్వరాల తో బాధ పడుతున్నారని, అన్ని గ్రామాల్లోకి మెడికల్ క్యాంపులు పెట్టి ప్రజలకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు.సిబ్బంది నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో స్థానిక వైద్యధికారిని డాక్టర్ స్వాతి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాల పాలిటెక్నిక్ కళాశాలను బీటెక్ కళాశాలగా అప్డేట్ చేయాలి.

హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 13, ప్రజా జ్యోతి.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం ఉద్యమాలకు ఊపిరి పోసిన పరకాల పాలిటెక్నిక్ కళాశాలను బీటెక్ కళాశాలగా మార్చాలని భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి కోరారు. ఆయన మాట్లాడుతూ వరంగల్ లో ఉన్నటువంటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను కాలేజ్ సర్వీస్ కమిషన్ మంత్రివర్గంలో బీటెక్ కళాశాలగా అప్డేట్ చేశారని తెలిపారు. అదేవిధంగా పరకాల పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను బీటెక్ కళాశాలగా మార్చాలని ఆయన కోరారు. పరకాల పట్టణంలో ప్రభుత్వ వైద్య కళాశాల , వంద పడకల ఆసుపత్రి, బీటెక్ కళాశాల తోపాటు నిరుద్యోగులకు ఎక్కువ శాతం టెక్స్టైల్ పార్కులో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో బడి పంతులు మృతి

ఇనుగుర్తి సెప్టెంబర్ 13(ప్రజా జ్యోతి):



మండల కేంద్రంలోని విజ్ఞాన్ హై స్కూల్ లో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వెనన‌గండ్ల మురళి (42) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు.కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వారం రోజుల క్రితం కిడ్నీ మరియు ఊపిరితిత్తుల సమస్యతో అనారోగ్య బారిన పడడంతో చికిత్స కోసం హన్మకొండలోని శ్రీ చక్ర హాస్పిటల్ కి తీసుకెళ్లగా వారం రోజుల పాటు చికిత్స పొందారు.శుక్రవారం రోజున రక్తంలోని షుగర్ లెవెల్స్ హఠాత్తుగా పడిపోవడంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గం మధ్యలో తుది శ్వాసను విడిచారన్నారు.దీనితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.సుమారు 22 సంవత్సరాల పాటు ఏకతాటిగా విద్యార్థులకు చదువు నేర్పి వెలుగు నింపిన ఉపాధ్యాయుడు అనారోగ్యంతో మృతి చెందడం పట్ల తోటి ఉపాధ్యాయులు,విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్ నుంచి రాష్ట్రస్థాయికి విద్యార్థి ఎంపిక

దామెర,సెప్టెంబర్13,ప్రజాజ్యోతి:

దామెర మండల జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుంచి జిల్లా స్థాయిలో గోల్డ్ మోడల్ సాధించిన 6 వ తరగతి విద్యార్థినిని రిత్విక్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. అలాగే రేపు జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు రిత్విక్ ను పంపిస్తున్నట్టుగా ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లకవత్ రాజేష్ కుమార్ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవేందర్ గారు విద్యార్థిని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నవీన్ రవీందర్ రమేష్ సుజనా శ్రీలత రుక్మిణి మాధవి పాల్గొన్నారు.

# ప్రజలకు సేవ చేయడానికి అమెరికా నుండి వచ్చాను





-కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడు కుంటాను

-స్థానిక ఎన్నికలలో విజయానికి కార్యకర్తలు సమన్వయం పనిచేయాలి

-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీరాజేందర్ రెడ్డి

పాలకుర్తి సెప్టెంబర్ 13( ప్రజజ్యోతి )

స్థానిక ఎన్నికలలో విజయానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని,రాజకీయంగా ప్రజలకు సేవ చేయడానికి అమెరికా నుండి వచ్చానని, ప్రజలు తిరస్కరించిన ఎర్రబెల్లి తీరు మారలేదని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలో రెడ్డి గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నియోజకవర్గంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై మాజీ సర్పంచ్, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతారావు, ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, శాతాపురం మాజీ ఉపసర్పంచ్ మారుజోడు సంతోష్, ముదిరాజ్ మహాసభ నియోజకవర్గ కన్వీనర్, దేవస్థానం మాజీ డైరెక్టర్ చిక్కుడు రాములు, వల్మిడీ గ్రామ ఉద్యమకారుడు చెరుకు ప్రభాకర్, దేవరుప్పుల మండలం కోలుకొండ తాజా మాజీ సర్పంచ్ కుర్నాల రవి పాలకుర్తి, శాతాపురం,గూడూరు, వల్మిడి, నర్సింగాపురం గ్రామాల 500 మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేందుకు నాయకులు, కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. నియోజకవర్గం లో స్థానిక సంస్థలు సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పీటీసీలు, ఎంపీపీలను గెలుచుకుంటే దయాకర్ రావును శాశ్వతంగా పర్వతగిరికి పంపవచ్చని కార్యకర్తలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని అన్నారు.ఎవరికి భయపడేది లేదని ధైర్యంతో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం సైనికుల వలె ముందుకు సాగారని అన్నారు. పాత కొత్త అనే తారతమ్యం లేకుండా కార్యకర్తలందరూ కాంగ్రెస్ గొడుగు కింద పని చేయాలని అన్నారు. అందరం కలసి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త హనుమాండ్ల తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పిసిసి మాజీ సభ్యులు నిరంజన్ రెడ్డి, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, తొర్రూరు సొసైటీ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, దేవరపుల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నల్ల శ్రీరాములు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు ధారావత్ రాజేష్ నాయక్, నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర చైర్మన్ చక్రాల రఘు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి ఆంగోత్ వినోద్ లోక్ నాయక్, జిల్లా నాయకులు వంగాల మల్లారెడ్డి,నియోజకవర్గం యూత్ ఉపాధ్యక్షులు గోనే మహేందర్ రెడ్డి , మల్లారెడ్డి, బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు జలగం కుమార్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్, పసలాది ఐలయ్య, యాక స్వామి, ఐలేష్, హరీష్, భాస్కర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో డిసిపి రాజమహేంద్ర నాయక్..



జనగామ జిల్లా సెప్టెంబర్ 13(ప్రజాజ్యోతి):-

జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ గణేష్ మండపం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో జనగామ డిసిపి రాజమహేంద్ర నాయక్, ఎస్ఐ రాజేష్ పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమాన్ని శ్రీలక్ష్మి షాపింగ్ మాల్ భోగ కైలాసం సహకారంతో నిర్వహించారు. శ్రీను, కిరణ్, రాజు, వినీత్, శ్రీకాంత్ చారి, అరుణ్, ప్రవీణ్, రాజు పాల్గొన్నారు. డిసిపి గారు మాట్లాడుతూ గుండ్లగడ్డ గణేష్ యూత్ గణేష్ మండపం వద్ద ఆర్గనైజేషన్ నవరాత్రులను చక్కగా నిర్వహిస్తున్నారని, సంవత్సరం మట్టి వినాయకుడితో నవరాత్రులు నిర్వహించాలని గుండ్లగడ్డ గణేష్ కమిటీ సభ్యులకు తెలపడం జరిగింది.

## నూతన కార్యదర్శికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



దేవరుప్పుల సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి):-

మండలంలోని చౌడూర్ గ్రామ నూతన కార్యదర్శిగా మద్దెల క్రాంతి కుమార్ ఇటీవల నియమితులయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎనుముల నాగరాజు శుక్రవారం వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు అనంతోజు రమణాచారి, ఇనుముల యాదగిరి, అనంతోజు రాజయ్య, ఇనుముల కుమారస్వామి, కంచర్ల సంపత్, ఇనుముల నర్సయ్య, ఇనుముల బిక్షపతి, బాషిపాక మల్లేష్, మేకల నరసింహులు, ఇనుముల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాధాల నివారణకై రక్షణ కవచాలు

**నర్సంపేట/ప్రజాజ్యోతి :**
గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నదని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. నర్సంపేట మండలం సర్వాపురం గ్రామం రేణుక ఎల్లమ్మ వద్ద గల తాటి వనంలో సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్ అధ్యక్షతన డివిజన్ లోని 6 మండలలాలకు చెందిన గీత కార్మికులకు రక్షణ కిట్లపై శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రక్షణ కిట్లు ధరించడం ద్వారా ప్రాణాపాయం ఉండదన్నారు. ప్రతి గీత కార్మికుడు ట్రయినర్లు చెప్పిన సూచనలు పాటించి శిక్షణ పొందాలని రమేష్ గౌడ్ పేర్కొన్నారు. సొసైటీ సభ్యులకు మాత్రమే కాకుండా ఏజెన్సీ గీత కార్మికులకు కూడా కాటమయ్య రక్షణ కవచాలు ప్రభుత్వం అందించాలని రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆబకారి శాఖ సిఐ. నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడత డివిజన్ లోని 33 మంది గీత కార్మికులకు రక్షణ కిట్లు మంజూరు చేసిందనారు. రెండో విడత మరో 50 మంది గీత కార్మికులకు కిట్లు మంజూరు చేస్తుందన్నారు.



ప్రభుత్వ పథకాలను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని నరేష్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమం లో ఆబ్కారి ఎస్. ఐ. ఆర్. రాజయ్య, బీసీ వెల్ఫేర్ అధికారులు భాస్కర్, నరేందర్, ట్రైనర్లు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, నరేష్, ప్రవీణ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్,రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్,జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, గంధసిరి సంబరాజ్యం గౌడ్, మర్ద సురేష్ గౌడ్, కక్కర్ల నాగయ్య గౌడ్, పొగాకు రమేష్ గౌడ్, మనోహర్ గౌడ్, గట్టు సమ్మయ్య గౌడ్, పూజారి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనానికి ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి: సీఐ మహేందర్ రెడ్డి




**దేవరుప్పుల సెప్టెంబర్ 13, (ప్రజాజ్యోతి):**
దేవరుప్పుల మండలంలోని డీజే ఆపరేటర్లతో సిఐ మహేందర్ రెడ్డి శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గణపతి నవరాత్రి ఉత్సవాలలో నిమజ్జనం రోజు డీజేలు, అధిక శబ్దం వచ్చే పరికరాలను పెట్టొద్దు అన్నారు. అలాంటివి వాడితే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై సృజన్ కుమార్, డీజే నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచూరి మృతి సిపిఎం పార్టీ ఉద్యమానికి తీరని లోటు

**-ఏచూరి మృతి దేశానికి పార్టీ ఉద్యమాలకు తీరనిలోటు**
**-ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**
**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజెందర్**
**-సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్**

**బచ్చన్నపేట సెప్టెంబర్ 13 (ప్రజాజ్యోతి):**
సిపిఎం పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి మృతికి పార్టీకి తీరనిలోటని జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాప సభకు సిపిఎం పార్టీ బచ్చన్నపేట మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అధ్యక్షతన ముఖ్య అతిథి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు సుంచు విజేందర్, మాట్లాడుతూ సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి దేశానికి సిపిఎం పార్టీ ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండి అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొని సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎదిగారని సిపిఎం పార్టీ ఉద్యమాలను వామపక్ష ఉద్యమాలను చేయడంలో ఆయన కీలక పాత్ర వహించండి అలాగే 2005 నుండి 2017 వరకు రాజ్య సభ సభ్యునిగా పార్లమెంటులో తన గలాన్ని విప్పి ప్రజలకు ఉపయోగపడేటువంటి చట్టసభలో చట్టాలు చేసే



దాంట్లో కీలకమైనటువంటి పాత్ర పోషించి ప్రజలలో తనదైన ముద్రను వేసుకున్నడని అటువంటి గొప్ప మేధావి లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బండ కింది బాల నారాయణ, రావుల రవీందర్ రెడ్డి, మిన్నలపురం ఎల్లయ్య, రవీందర్ రెడ్డి రామగళ్ళ అశోక్,బైరగోని బలరాములు, అన్నేబోయిన శ్రీనివాస్, తాడెం రాములు,అన్న బోయిన రాజు, గోలకొండ రాజు, బోదాసు సుధాకర్, పొన్నాల రాజవ్వ, చుక్క సులోచన, గోల్కొండ ఈదమ్మ, గంధమాల నవనీత, కర్రె మమత, నిర్మల, లక్ష్మి, రాణి,కవిత, శైలజ, అంజమ్మ, పోచమ్మ, పాకాల కవిత, కొలుగూరి సులోచన, శ్రీలత,తదితరులు పాల్గొన్నారు

## గణనాథుని మండపం వద్ద కుంకుమ పూజలు, అన్నదానం

**-అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు, భక్తులు.**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 13.**
జి.ఎం.ఆర్ వెంచర్ గణేష్ మండలి ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం జరుగుతుంది. ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజును పురస్కరించుకొని స్వామివారికి అమృత కవిత క్రాంతి కుమార్ దంపతులు పూజలో పాల్గొనడం జరిగింది. గణనాథుని వద్ద అధిక సంఖ్యలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించడం జరిగింది. అలాగే కార్తికేయ బిల్డర్స్ వారి సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు సుజాత, సుప్రజ, శాంత, శిరీష కళావతి, జలజ, సుమ, భాగ్యలక్ష్మి తో పాటుగా కమిటీ సభ్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.



## మైలారం జెడ్పి.ఎస్.ఎస్ పాఠశాలలో గణపతి కి ప్రత్యేక పూజలు చేసిన ఉపాధ్యాయులు.





**రాయపర్తి మండలం సెప్టెంబర్ 13 ప్రజా జ్యోతి.**
గురువు విద్యను బోధించడమే కాదు విద్యార్థులకు చదువు, ఆరోగ్యంతో పాటు సకల సౌభాగ్యాలు కలగాలని గణపతి నవరాత్రి పూజలో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు చేసిన ఉపాధ్యాయులు.రాయపర్తి మండలం మైలారం గ్రామంలో జిల్లా ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చదువు, ఆరోగ్యం బాగుండాలని గణపతి నవరాత్రి పూజలో భాగంగా గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించారు మమత సోషల్ ఉపాధ్యాయురాలు తన సొంత ఖర్చుతో రుచికరమైన భోజన ప్రసాదంగా చేయించి విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో ఆప్యాయంగా అందించారు. పిల్లల పట్ల ఉన్న ప్రేమ చూసిన విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు వెంకటాచారి, ఉపాధ్యాయుల బృందం మమత, జ్యోతి, లత, ప్రమోదిని, సౌజన్య, రమేష్, సంధి బుచ్చిరెడ్డి, పట్టాపురం బిక్షపతి, ఎనగందుల మహేందర్, పిడుగు అశోక్, కుల సిద్దు సోమయ్య, విద్యార్థిని విద్యార్థులు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.